


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 23-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 323 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## దుష్ప్రచారం తగదు

- జగన్.. గోబెల్స్‌ను మించిపోయాడు
- జగన్, అతని మీడియా దుష్ప్రచారానికి తెగబడుతున్నాయి
- కాబోయే ప్రధానిని నిర్ణయించేది తెలుగుదేశం పార్టీనే
- జగన్‌పై యనమల ధ్వజం



అమరావతి : వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. హిట్లర్ తన దుష్ప్రచారం కోసం గోబెల్స్‌ను పెట్టుకుంటే.. జగన్ సాక్షిని పెట్టుకున్నాడని పోల్చారు. అబద్ధాలు, దుష్ప్రచారంలో సాక్షి గోబెల్స్‌ను మించిపోయిందని మండిపడ్డారు. హిట్లర్ ఆత్మహత్య చేసుకున్న మరునాడే గోబెల్స్ కూడా కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నాడని.. 2019 ఎన్నికల తరువాత జగన్, ఆయన మీడియా రెండూ కనిపించవని యనమల అన్నారు.

భాజపా పంచన చేరి జగన్ తెదేపాపై దుష్ప్రచారం చేస్తున్నారని తరువాయి 2లో..

# సీమలో కరవు.. కోస్తాలో వరదలు

### రూ.600కోట్ల నష్టం .. నిలిచిన పోలవరం పనులు

### పోలవరం బాధ్యత కేంద్రం తీసుకున్నా అభ్యంతరం లేదు

### చంద్రబాబు ఏరియల్ సర్వే, నిలిచిన పోలవరం పనులు

రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమలో కరువు పరిస్థితులుండగా, కోస్తాంధ్ర ప్రాంతంలో విపరీతమైన వర్షాపాతం నమోదవుతోందని చెప్పారు.

పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు.

అనంతరం రాజమహేంద్రవరం విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**సీమలో కరువు.. కోస్తాలో వర్షాలు**

ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ.. రాయలసీమలో కరువు పరిస్థితులు ఉండగా.. కోస్తాలో భారీ వర్షాలతో వరదలు వచ్చాయని చెప్పారు.

రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో కరువు ఉందని, గోదావరి నుంచి 1500టీఎంసీలు సముద్రం పాలయ్యాయని చెప్పారు.



**రూ.600కోట్ల నష్టం**

తూర్పుగోదావరి జిల్లాలోని 45గ్రామాలకు వరద తాకిడి ఎక్కువగా ఉందని, బాధితుల కోసం 16పునరావాస కేంద్రాలు నడుస్తున్నాయని తరువాయి 2లో..

ఆసియా క్రీడలు..

## షూటింగ్‌లో భారత్‌కు మరో స్వర్ణం



వార్త 8వ పేజీలో..

ఖేల్ ఖతం..

## టీమిండియా ఘన విజయం



వార్త 8వ పేజీలో..

## పోలవరం పనులకు ఆటంకం



పోలవరం: పశ్చిమగోదా వరిజిల్లా పోల వరంలో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో పోలవరం కడెమ్మ వంతెన పూర్తిగా నీటమునిగింది. దీంతో పోలవరం ప్రాజెక్ట్‌కు తరువాయి 2లో..

## వాజ్‌పేయి 'అస్థి కలశ యాత్ర'

- కలశాలను అందజేసిన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి అస్థి కలశాలను వివిధ రాష్ట్రాలకు చెందిన బీజేపీ అధ్యక్షులకు ప్రధాని మోదీ అందజేశారు. దేశంలోని 100 నదుల్లో ఈ అస్థికలను నిమజ్జనం చేసేందుకు 'అస్థి కలశ యాత్ర'లను బీజేపీ చేపడుతోంది.

రాష్ట్ర రాజధానుల్లో ఈ యాత్రలు ప్రారంభమై అన్ని బ్లాక్‌లకూ చేరుకుంటాయి. వివిధ రాష్ట్రాల పార్టీ చీఫ్‌లకు వాజ్‌పేయి అస్థి కలశాలను అందజేసిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, సుష్మాస్వరాజ్, వాజ్‌పేయి దత్తపుత్రిక నమిత భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ అస్వస్థతతో ఈనెల 16న వాజ్‌పేయి తుదిశ్వాస విడిచారు.

## ప్రజాసంకల్ప యాత్రకు బక్రీద్ పండుగ సందర్భంగా విరామం



వార్త 2వ పేజీలో..

## ముఖ్యమంత్రి, ఉపరాష్ట్రపతి పర్యటనలకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు జిల్లా పర్యటనలు విజయవంతం అయ్యేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డాతో కలసి ముఖ్యమంత్రి, ఉపరాష్ట్రపతి పర్యటన స్థలాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత జ్ఞాన భేరి కార్యక్రమ నిర్వహణకు ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సభాస్థలి, స్టాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్న సుమారు 60 స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శిస్తారని, స్టాళ్ళంటినీ ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని అధికారులను, ముఖ్యమంత్రి తిలకించే విధంగా పటిష్టంమైన భద్రత ఏర్పాట్లు ంచయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి చర్చిస్తారని, అందుకు మంచి తరువాయి 2లో..




## వైఎస్సార్‌సీపీలో పలు నియామకాలు

హైదరాబాద్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఖతార్ ఎన్‌ఆర్‌ఐ విభాగంలో పలునియామకాలు జరిగాయి. పార్టీకి చెందిన కొందరు ప్రవాసాంధ్రులను వివిధ పదవులలో నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

**వైఎస్సార్‌సీపీ ఖతార్ ఎన్‌ఆర్‌ఐ విభాగం కమిటీ**

| పేరు | హోదా |
|---|---|
| బండెల విల్సన్ బాబు | సేవాదళ్ ఇంచార్జ్ |
| కర్రి లక్ష్మయ్య | గవర్నింగ్ కౌన్సిల్ |
| నేతల జయరాజు | ఎస్సీఎస్టీ ఇంచార్జ్ |
| షేక్ దర్బార్ బాషా | మైనారిటీఇంచార్జ్ |
| షేక్ రఫీ | మైనారిటీ వైస్ ఇంచార్జ్ |
| షేక్ అలీ మహ్మద్ కాసిం | మైనారిటీ వైస్ ఇంచార్జ్ |

తరువాయి 2లో..



# టిడిపి పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## అరకులోయ వైయస్సార్‌సీపీ సమన్వయకర్త చెట్టిపాల్గుణ

అరకులోయ : నియోజకవర్గం అనంతగిరి మండలం సీతంపేట గ్రామంలో అరకులోయ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో 158 మంది టిడిపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ టిడిపి పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అరకులోయ వైఎస్సార్ సిపి సమన్వయ కర్త చెట్టిపాల్గుణ అన్నారు మండలం లోని కాశీపట్నం పంచాయతీ సీతంపేట గ్రామంలో బుదవారం నాడు గిరిజనులు కు నవరత్నాల గురించి వివరించారు గ్రామంలో గిరిజ నులుతో బారీ ర్యాలీ చేపట్టి అనంతరం గిరిజనులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అద్యక్షుడు శెట్టి ఆనంద్ అద్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు టిడిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నాయకులు వివరించారు అనంతరం చెట్టిపాల్గుణ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో టీడీపీ ప్రభుత్వం పాలకులు విఫలమయ్యారని గిరి గ్రామాల సమస్యలపై ప్రభుత్వం స్పందించిన దాఖలాలు లేవని అన్నారు అర్హులైన గిరిజనులు కు పించన్లు అందిస్తున్నామని టిడిపి గొప్పలు చెప్పుకోవడం తప్ప నిజానికి నేటికి అనేక గిరి. గ్రామాలలో పర్యటించి నప్పుడు మాదృష్టికి సమస్యలు వస్తున్నాయని అన్నారు సీతంపేట గ్రామానికి వెళ్లేందుకు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సమీపంలో వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం గిరిజనులు వర్షాకాలంలో గోస్తనీ నది దాటి గ్రామం లోకి రాలేని పరిస్థితి నెల కొందని అన్నారు నాలుగు పంచాయతీ ల ప్రజలకుఈవంతెన ఉపయోగకరంగా ఉంటుందని కనుక సీతంపేట గ్రామంవద్ద గోస్తనీ నధి పై వంతెన నిర్మించాలని చెట్టిపాల్గుణ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమములో అనంతగిరి మండల అధ్యక్షుడు ఆనంద్, హుకుంపేట మండల అధ్యక్షుడు జి.కొండబాబు, పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. మితుల, మండల ప్రధాన కార్యదర్శిలు డి.దానియేలు, తవిటినాయుడు, యువ జన అధ్యక్షుడు జన్ని. విశ్వనాథం, యువజన నాయకులు నవీన్, రాజారావు, జామ రాజు, జాన్ బాబు,రౌతయ్య, నాయుడు, రవి, సింహచలం మహిళల నాయకురాలు వార్డు మెంబర్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ సీతంపేట గ్రామంవద్ద వంతెన నిర్మించవలసిన గోస్తనీ నదివద్ద సీతంపేట గ్రామప్రజలతో చెట్టి పాల్గుణ

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పరవాడ :మండలం లోని పార్మసిటి టోరంటో సంబందించిన గ్రీన్ బెల్ట్ లో బుధవారము గుర్తుతెలయని మృతుదేహం లభ్యమైంది. దీనికిసంబందించిపరవాడ రైటర్ జాన్ కెనడీ తెలిపిన వివరాలు ప్రకారము పార్మసిటిలో టోరంటో సంబందించిన గ్రీన్ బెల్ట్ కి ఇరవై అడుగులు దూరంలో వున్న ముళ్ళపొదల్లో గుర్తు తెలయనిమృతుదేహం లభ్యమైంది.మృతుని వయస్సు సుమారు యాభైఐదుసంవత్సరాలు వుంటాయని అంచనా.మృతుదేహన్ని పోస్టు మార్టం నిమిత్తము అనకాపల్లి ఎన్టీఅర్ హస్పటల్ కి తరిలించారు.ఇ.బోనంగివిఅర్వో పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



పరవాడ పార్మసిటీలో లభ్యమైన గుర్తుతెలయని మృతుదేహం

# భక్తి శ్రద్ధలతో బక్రీద్



భీమునిపట్నం : బక్రీద్ సందర్భంగా బుధవారం భీమిలి, తగరపువలస లలో ముస్లిం సోదరులు మసీదుల కు వెళ్ళి భక్తి శ్రద్ధలతో నమాజు చేసారు. ఈద్గా మైదానం లో ప్రత్యేక ప్రార్దనలు చేసారు .ఈ కార్యక్రమం లో జామియా మసీద్ కమిటీ సభ్యులు షేక్ అన్వర్, అస్లామ్ ఖాన్ (షైను), మహమద్ ముసా, జామియా మసీద్ గురువు నసీం అఖ్తర్, జమాల్ ముస్లిం సోదరుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే తగరపువలస లోరంజాన్ పండుగ సంద ర్భంగా స్థానిక న్యాయవాది కె.ఎస్. ఎం సుధాకర్ ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి స్వీట్లు పంచు కుని తిన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు సమానమే నని తెలిపారు.

# ఎ.ఎం.జి పారశాల విద్యార్థులు ప్రతిభ



భీమునిపట్నం : ఈనెల 20, 21 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విజయవాడ లో జరిగిన సౌత్ జోన్ స్టేట్ మీట్ లో భీమిలి కి చెందిన ఎ.ఎం.జి పాటశాల విద్యార్థులు విజయకేతనం ఎగురు వేసారు. వంద మీటర్ల రిలేలో పదవ తరగతి చదవుతున్న ఆర్.శేఖర్ అలాగే రెండు వందల మీటర్లు రిలే లో ఇంటర్ మొదటి సంవ త్సరం చదువుతున్న ఆర్.సాయి అనిత, ప్రదమ స్థానాలలోను మూడు కిలోమీటర్ లో ఎల్ మేరీ గ్రేస్,కు ద్వితీయ స్థానం వచ్చిం దని ఎఎం జి సంస్థల సి.ఇ.ఓ సెరిన్ వివేక్ తెలిపారు.

ఆయన మాట్లా డుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించాలని సూచిం చారు.

పి.ఈ.టి బ్రహ్మజీ, విద్యార్థులను పాఠశాల సిబ్బంది యాజమాన్యం అబి నందించారు.

## వైయస్సార్ వెంట
# ముస్లిం సోదరులు



ముస్లింల సమావేశంలో అవనాపు సోదరులు

విజయనగరం: పట్టణంలోని ముస్లిం సోదరులంతా అవనాపు కుటుంబంతోనే ఉంటారని కంటోన్మెంటు ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలరు ఎమ్.ఏ.మదీన్ తనయుడు అబ్దుల్ నాఫె, సల్మాన్, రషీద్ అన్సారీలతో పాటు పలువురు ముస్లిం యువకులు ప్రకటించారు.బక్రీద్ సందర్భంగా బుధవారం స్థానిక విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు అవనాపు విక్రమ్, అవనాపు విజయ్‌లకు వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్, విజయ్‌లను ముస్లిం యువకులు ఘనంగా సన్మానిం చారు. దివంగత మ్యున్సిపల్ చైర్మన్ అవనాపు సూరిబాబు ముస్లిం లకు ఎంతో మేలు చేశారని అందువలన ఆ కుటుంబం పట్ల ముస్లింలకు ఎనలేని గౌరవమన్నారు.అంతకుముందు విక్రమ్, విజయ్‌లతో పాటు వైసిపి నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విక్రమ్ విజయ్‌లు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించి, పలు సంక్షేమ పథకాలు అమలు చేసారని గుర్తు చేస్తూ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని మనం ముఖ్యమంత్రిగా చేసి సంక్షేమ పాలన తెద్దామని విక్రమ్, విజయ్‌లు అన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు పిన్నింటి చంద్రమౌళి, ఒమ్మి శ్రీను, ముల్లు త్రినాధ్, పిలకా శ్రీను, పిళ్లా రామకృష్ణ, గంటా సూర్యారావు, పతివాడ వెంకటరావు, పడగల శ్రీను, పైల పెద్ద, శ్రీను, రెడ్డి రామ్ము, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



అనకాపల్లి : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కృషి చేయాలని, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి వరకు ఎన్నో పార్టీలు ప్రజా స్వామ్యం పేరుతో పోటీ చేసి, గెలుపొంది ప్రజలకు సంపూర్ణ న్యాయం చేయలేకపోయారని, ఈ తరుణంలో ప్రజల బాగోగుల కోసం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల నుంచి పుట్టుకొచ్చిన జనసేన పార్టీకి యువతలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ఏపార్టీకూడా సముచిత న్యాయం చేయలేకపోయిందని తద్వారా దిన దినం నిరుద్యోగ సమస్యతో యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికలలో ప్రజలే పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈసందర్భంగా కశింకోట మండలానికి చెందిన సుమారు 500 మంది కొణతాల సీతారాం ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. వారందరి ముత్తా గోపాలకృష్ణ పార్టీకండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. తొలుత పూడిమడక రోడ్, నాలుగురోడ్ల జంక్షన్, చోడవరం రోడ్‌లో బైక్ యువతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసారు. ఫ్లెక్సీలు బ్యానర్లతో పురవీధులన్నీ మారుమ్రోగిపోయాయి. జనసేన అధినేత కొణతాల సీతారాం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి, యువత సైనికుల్లా పనిచేసి అధినేత పవన్ కళ్యాణ్ గెలుపుకు సాయిశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ అధికారం వస్తే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నలు మూలల నుంచి వచ్చిన పవన్ కళ్యాణ్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 25న మహిళా సమానతాదినోత్సవ వేడుకలు

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట మండపం సమీపంలో గల పల్లవీ విద్యామందిర్‌లో ప్రపంచ మహిళా సమానతా దినోత్సవ వేడుకలు జరుగుతాయని, ఈ వేడుకల్లో మహిళా కమీషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, డాక్టర్ ఎం కృష్ణకుమారి, ఎం.ఆర్.ఎ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఏ కళ్యాణి, ఎం. ఆర్. మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఎం సరస్వతి, డాక్టర్ సనపల విద్య, గోకులానందం సుశీల, తెలుగునాడు డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షురాలు కె విమలారాణి పాల్గొంటారని క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# ముఖ్యమంత్రి, ఉపరాష్ట్రపతి పర్యటనలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించాలన్నారు. ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులందరూ ఈ జ్ఞానభేరి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు భోజన సదుపాయం, మంచినీరు, వసతులు పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా కలెక్టర్‌కు వివరించారు.

అనంతరం బీచ్ రోడ్డులో వైఎంసిఎ ఎదురుగా ఏర్పాటు చేసిన ఆర్ ఎబిలిటీస్ పార్క్‌ను కలెక్టర్ సందర్శించారు. అక్కడ ముఖ్యమంత్రి పర్యటనకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్ ఎబిలిటీస్ పార్క్ ప్రారంభోత్సవానికి, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనుల శంకుస్థాపనకు, ప్రారంభోత్సవాలకు చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ తిలకించి ముఖ్యమంత్రి సందర్శించేందుకు వీలుగా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ.సి.లు కార్పెట్‌ను కూడా వేయాలని అధికారులకు సూచించారు.

ఉపరాష్ట్రపతి పర్యటన వేదికల పరిశీలన

భారత ఉపరాష్ట్రపతి ఈ నెల 24న నగరంలో పర్యటించనున్న స్థలాలను కూడా కలెక్టర్ సందర్శించారు. వుడా చిల్డ్రన్ ఏరీనాలో ఉప రాష్ట్రపతి క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్, బార్కు అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం షీలానగర్‌లో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

సంయుక్త కలెక్టర్-2 ఎ. సిరి, ఎయు రిజిస్ట్రార్ నిరంజన్, అడిషనర్ కమిషనర్ ఆఫ్ పోలీసు పకీరప్ప, ఏసిపీ ( క్రైం ) సురేష్ బాబు, ఏ.సి.పి. కింజరాపు ప్రభాకర రావు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# దుష్ప్రచారం తగదు

యనమల మండిపడ్డారు. జాతీయ రాజకీయాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో యథాలాపంగా చర్చించారని, దానికి చిలవలు పలవలుగా ప్రచారం చేయడం అతి హేయమని దుయ్యబట్టారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా జగన్, అతని మీడియా దుష్ప్రచారానికి తెగబడిందని విమర్శించారు. కాంగ్రెసేతర, భాజపాయేతర పార్టీలను ఏకం చేయగల శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందని, ఇది ఇప్పటికే చరిత్రలో రుజువైందన్నారు. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్‌ల ఏర్పాటు వెనుక కీలక భూమిక తెలుగుదేశందే అని యనమల గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ దిశగానే తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందన్నారు.

కాబోయే ప్రధానిని నిర్ణయించేది తెలుగుదేశం పార్టీనేనని, 2019 తర్వాత ఏర్పడేది భాజపాయేతర, కాంగ్రెసేతర ప్రభుత్వమేనని యనమల స్పష్టం చేశారు. ఎవరి పంచనా చేరాల్సిన దుస్థితి తెలుగుదేశం పార్టీకి లేదని పేర్కొన్నారు. 2019లో అఖండ మెజారిటితో తెలుగుదేశం గెలుపు ఖాయమని, అది గ్రహించే జగన్ భయపడి తప్పుడు ప్రచారానికి తెగబడ్డారని యనమల ఆగ్రహం వ్యక్తంచేశారు. భాజపా చుట్టూ, పీఎంవో చుట్టూ తిరిగింది జగన్ కాదా? తండ్రి శవం ఉండగానే సోనియా కాళ్లు పట్టుకుంది జగన్ కాదా? అని ప్రశ్నించారు. కేసుల మాఫీ కోసం ఇప్పుడు మళ్లీ భాజపా కాళ్లు పట్టుకోవడం నిజం కాదా? అంటూ నిలదీశారు.

తెదేపాని విమర్శించే నైతిక అర్హత జగన్‌కు లేదన్నారు. రాష్ట్రం కోసమే భాజపాతో పొత్తు పెట్టుకున్నామన్న యనమల.. రాష్ట్రం కోసమే ఎన్డీఏ నుంచి బైటకొచ్చి పోరాడుతున్నామన్నారు. జగన్ చంద్రబాబుకు ఆరు పెళ్లిళ్లు, పవన్ కళ్యాణ్‌కు నలుగురు పెళ్లాలు అంటూ.. ఇష్టమొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్, ఆయన మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక కన్ను వేయాలని యనమల కోరారు.

# సీమలో కరవు.. కోస్తాలో వరదలు

చెప్పారు. భారీ వర్షాల కారణంగా 6,600 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఎర్రకాలువ వల్ల ఎక్కువ నష్టం జరిగిందని తెలిపారు. కాజ్‌వేల పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. రెండు జిల్లాల్లో కలిపి రూ.600కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన పరిహారం చెల్లిస్తామని చంద్రబాబు తెలిపారు. హెక్టారుకు రూ.25వేలు చొప్పు న నష్ట పరిహారం అందిస్తామన్నారు.

**పోలవరం బాధ్యత కేంద్రం తీసుకున్నా అభ్యంతరం లేదు**

ఎర్రకాలువ ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం తెలిపారు. ఆర్‌అండ్‌బీ రహదారులకు రూ.35కోట్లు కేటాయిస్తామన్నారు. పోలవరం పనులు 57.5శాతం పూర్తయ్యాయని చంద్రబాబు తెలిపారు. వచ్చే ఏడాది మే నాటికి పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. పోలవరం కోసం కేంద్రం నుంచి రూ.2,600కోట్లు రావాల్సి ఉందని అన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణ బాధ్యతలు తీసుకున్నా తమకు అభ్యంతరం లేదని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 57ప్రాధాన్య ప్రాజెక్టులు చేపట్టామని, ఇందులో 16పూర్తయ్యాయని సీఎం వివరించారు.

**నిలిచిన పోలవరం పనులు**

కాగా, భారీ వర్షాలు, వరదల కారణంగా పోలవరం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. వరద ఉధృతి బాగా పెరిగిపోవడంతో పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీంతో పోలవరం పనులు తాత్కాలికంగా నిలివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎగువ నుంచి భారీగా వరద నీరు రావడంతో పోలవరం కడెమ్మ వంతెన పూర్తిగా నీటమునిగింది. దీంతో పోలవరం ప్రాజెక్ట్ కు రవాణా మార్గం పూర్తిగా మూసుకుపోయింది. ప్రాజెక్ట్ స్పిల్ ఛానల్‌కు వరద నీరు పోటెత్తడంతో పనులు నిలిచిపోయాయి. వరదల కారణంగా గిరిజన గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అధికారులు వారికి కావాల్సిన సహాయసహకారాలను అందిస్తున్నారు.

# పోలవరం పనులకు ఆటంకం

రవాణా మార్గం పూర్తిగా మూసుకుపోయింది. ప్రాజెక్ట్ స్పిల్ ఛానల్ కు వరద నీరు పోటెత్తడంతో పనులు నిలిచిపోయాయి. కొత్తూరు కాజ్ వే పైకి పది అడుగులు మేర నీరు చేరడంతో సమీపంలోని 19 గిరిజన గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరదల్లో చిక్కుకున్న గిరిజన గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి 20 కిలోల చొప్పున రెవెన్యూ అధికారులు బియ్యం పంపిణీ చేస్తున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను గోదావరి వరద ముంచెత్తింది. వేలేరుపాడు మండలంలో ఇప్పటికే ఐదు గ్రామాలను ఖాళీ చేయించారు. రేపాకగొమ్ము, తోటకూరుగొమ్ము, తిరుమలాపురం, నారవరం, చిగురుమామిడి గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కమ్మరగూడెంలో పెదవాగు ముంచేత్తింది. దీంతో పలు ఇళ్లు వాగు ప్రవాహంలో కొట్టుకుపోయాయి. సాయంత్రానికి వరద మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కొత్తపట్టిసీమ, గూటాల, తాడిపూడి, తాళ్లపూడి గ్రామాల్లో గోదావరి గట్లు బలహీనంగా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఆలయాలన్ని నీట మునిగాయి. పరిస్థితిని మంత్రి జవహర్ సమీక్షిస్తున్నారు.

# వైఎస్సార్‌సీపీలో పలు నియామకాలు

| | | | |
|---|---|---|---|
| ఎస్. వసంతప్ప | యూత్ వైస్ ఇంచార్జ్ | షేక్ మహబూబ్ బాషా | మైనారిటీ మెంబర్ |
| రాజు మేడంకి | యూత్ వైస్ ఇంచార్జ్ | షేక్ సుబాన్ బాషా | మైనారిటీ మెంబర్ |
| కర్నేలు కోనాల | స్పోర్ట్స్ మెంబర్ | పటాన్ మహబూబ్ బాషా | మైనారిటీ మెంబర్ |
| బీర రవికుమా | స్పోర్ట్స్ మెంబర్ | కొనకొండు నరేంద్ర రెడ్డి | యూత్ మెంబర్ |
| మహ్మద్ షేక్ | స్పోర్ట్స్ మెంబర్ | కొండూరు యల్లం రాజు | యూత్ మెంబర్ |
| షేక్ మహ్మద్ జాఫర్ | మైనారిటీ మెంబర్ | చంద్రమోహన్ రెడ్డి జె | యూత్ మెంబర్ |
| ఖలీల్ సబ్‌జాన్ | మైనారిటీ మెంబర్ | నాగెనేని నర్సింహా రావు | యూత్ మెంబర్ |
| షేక్ నయాబ్ | మైనారిటీ మెంబర్ | షేక్ అబ్దుల్ రసూల్ | యూత్ మెంబర్ |

# ప్రజాసంకల్ప యాత్రకు బక్రీద్ పండుగ సందర్భంగా విరామం

## గురువారం యధావిధిగా పాదయాత్ర

విశాఖపట్నం: రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు బుధవారం విరామం ప్రకటించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా యాత్రకు విరామం ప్రకటించినట్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రొగ్రామ్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ తలశిల రఘురాం ప్రకటించారు.

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను నిర్వహించుకునేందుకు వీలుగా పాదయాత్రకు విరామం ప్రకటించినట్టు ఆయన తెలిపారు. పాదయాత్ర గురువారం నుంచి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు పార్టీ తరపున రఘురాం శుభాకాంక్షలు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రకృతి విపత్తు..

ఇప్పటికైనా సహజ వరద ప్రవాహాలను తాగు, సాగునీరు అవసరాల పేర అడ్డుకోవటం నియంత్రించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆనకట్టలు కట్టి తగు నిర్వహణ, పర్యవేక్షణ లేకుండా నీటి నిల్వలు చేస్తే ఎంతటి విపత్తుకు దారితీస్తుందో కేరళ అనుభవంలోకి తెచ్చింది. ఇప్పటికైనా వరద మైదానాల అక్రమణలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ దిశలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం, మిషన్ కాకతీయ లాంటి కార్యక్రమాలు వరద ముప్పునకు ముకుతాడే వేసేవే అనటంలో సందేహం లేదు. ఆదిలాబాద్ జిల్లాలోనూ కొత్తగా జలాశయాల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరదలతో అతలాకుతలమైన కేరళ ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్నది. సహాయ కార్యక్రమా లు దాదాపు తొంభై శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నాయి. వర్షా లు తెరిపిచ్చి వరద ఉధృతి తగ్గటంతో పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు, స్వచ్ఛంద సహాయక బృందాలు సమాయత్తం అవుతున్నాయి. నిజానికి సహాయ రక్షణ చర్యలు అందించ టం కన్నా పునరావాస కార్యక్రమాలు చేపట్టడం దుర్లభంగా ఉన్నది. 5,645 సహాయ శిబిరాల్లో ఉన్న ఏడున్నర లక్షల మంది ఇప్పుడిప్పుడే సొంతగూటికి చేరుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. స్వస్థలాలకు చేరుకున్న జనాలకు కూలిన గోడలు, కుంగిపోయి బురదతో నిండిన ఇండ్లు దర్శనమిస్తున్నాయి. మరోవైపు వరద నీటిలో చనిపోయిన పెంపుడు జంతువులు, పశుపక్ష్యాదు ల కుళ్లిన మృతకళేబరాల దుర్వాసనతో అంటురోగాలు ప్రబలే పరిస్థితులు గుబులు పుట్టిస్తున్నా యి. పునరావాస, సహాయక చర్యలు చేపట్టే కొద్దీ వరద మృతుల సంఖ్య ఇంకా పెరిగే పరిస్థితు లే కనిపిస్తున్నాయి. అయితే ఈ వరద ఉపద్రవం వెనుక ప్రకృతి ప్రకోపం కన్నా మానవ తప్పిదమే ఎక్కువని తెలుస్తున్నది. సహజసిద్ధమైన ప్రవాహాలకు అవరోధం కలిగించే నిర్మాణాలు కడి తే ఎలాంటి ఉత్పాతాలు సంభవిస్తాయో కేరళ తార్కాణంగా నిలుస్తున్నది. అలాగే పర్యావరణా న్ని విధ్వంసం చేస్తే దాని పర్యవసానం ఎలా ఉంటుందో తేటతెల్లమైంది. కేంద్ర వరద నియంత్రణ బోర్డు 1957లోనే దేశంలోని వరద మైదానాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో విచ్చలవిడిగా చేపట్టే అభివృద్ధి, విధ్వంసక చర్యలను నిరోధించటానికి చర్యలను సూచించింది. కానీ ఆ సూచనలను ఎవరూ పట్టించుకున్న పాపానపోలేదు. అన్నింటికన్న ముఖ్యంగా 2011లోనే పశ్చిమ కనుమల్లోని పర్యావరణ పరిస్థితులపై మాధవ్ గాడ్గిల్ కమి టీ చేసిన సూచనలను కేరళలో ఇప్పటివరకు ఏర్పడిన ప్రభుత్వాలేవీ పట్టించుకున్న దాఖలాల్లేవు. పశ్చిమ కనుమల్లో పర్యాటక అభివృ ద్ధి పేరిట చేసిన నిర్మాణాలు, అటవీ విధ్వం సం అంతా ఇంతాకాదు. ఇలాంటి చర్యల న్నింటినీ నిలిపి వేసి, క్వారీ, ఇసుక మాఫియా ను అరికట్టకపోతే పెద్ద విపత్తు సంభవిస్తుం దని హెచ్చరించిన గాడ్గిల్‌ను అభివృద్ధి వ్యతిరేకి అని తూలనాడారు. నానాయాగి చేసి వ్యక్తిగతంగా దూషించారు. ఆ తర్వాత వేసిన కమిటీలన్నీ పశ్చిమ కనుమల విధ్వంసాన్ని నిలిపివేయాలని చెప్పుకొచ్చాయి. అయినా పాలకులు దేన్నీ చెవినపెట్టలేదు. నిప్పుతో చెలగాటమాడొద్దని విజ్ఞులు చెప్పినట్లు, నీళ్లతో నిర్లక్ష్యంగా వ్యవహరించటం అనేది ఎంతటి విపరీత పరిణామాలకు దారితీస్తాయో కేరళ వరదలు తేల్చిచెప్పాయి. ఈ నేపథ్యంలోనే జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) దేశంలో వరదల ప్రమాదం గురించి చేసిన హెచ్చరిక గుబులు పుట్టిస్తున్నది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా 640 జిలాల్లో చేసిన అధ్యయనం ప్రకా రం వచ్చే పదేండ్లలో వరదల కారణంగా పదహారు వేల మందికి పైగా మరణించవచ్చనీ, 47 వేల కోట్ల మేర ఆస్తి నష్టం సంభవిస్తుందని హెచ్చరించటం గమనార్హం. వరదముప్పు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, జార్ఖండ్, అసోం, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఒడిశా, తెలంగాణ, ఏపీ ఉన్నా యి. వరదల వల్ల ఆస్తి, ప్రాణనష్టం అధికంగా జరిగే రాష్ట్రాల్లో మన రాష్ట్రం కూడా ఉండటం గమనించాల్సిన విషయం. అలాగే తెలంగాణలో 14 లక్షల హెక్టార్ల ప్రాంతాన్ని వరద తాకిడి గలదిగా గుర్తించటం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ముంబై, చెన్నై లాంటి నగరాలను వరదలు ముంచెత్తి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న స్థితిని చూస్తూనే ఉన్నాం. ఇప్పటికైనా సహజ వరద ప్రవాహాలను తాగు, సాగునీరు అవసరాల పేర అడ్డుకోవటం నియంత్రించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆనకట్టలు కట్టి తగు నిర్వహణ, పర్యవేక్షణ లేకుండా నీటి నిల్వలు చేస్తే ఎం తటి విపత్తుకు దారితీస్తుందో కేరళ అనుభవంలోకి తెచ్చింది.

### కేరళ బాధితులకు

# నగర వైకాపా చేయూత

## ఉదారంగా విరాళాలు సమర్పించిన నాయకులు




విశాఖ సిటీ : ప్రకృతి ప్రకోపానికి సర్వం కోల్పోయిన కేరళ వరద బాధితులకు విరాళాలు ఇస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. రాజకీయ, సినీ, స్పోర్ట్స్, ప్రముఖులే కాకుండా సామాన్యులు సైతం సాయం చేస్తున్నారు. తమకున్నంత వరకు సాయం చేసి కేరళ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. కేరళ ప్రజల కష్టాలను చూసి చలించిన విశాఖ వైఎస్ఆర్ పార్టీ నాయకులు అధ్వర్యంలో పదమూడు లక్షల పది వేల రూపాయలు కేరళ రాష్ట్రానికి అందిస్తూన్నామని వై.సి.పి.నగర అధ్యక్షుడు మళ్లా విజయ ప్రసాద్ తెలిపారు నేడు మద్దిలపాలెం దరి పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని ప్రజలకు తన వంతు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు రావడం శుభ పరిణామమని స్పష్టం చేశారు. వర్షాలు, వరదలు కేరళను అతలాకుతలం చేస్తున్నాయని వార్తలు విన్న తాము.. తక్షణమే కేరళకు జిల్లా పార్టీ తరుపున తమ వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నామని తెలియజేశారు. ఈ మెత్తంని విశాఖపట్నంలో ఉన్న కేరళ కళా సమితి వారికీ అందచేయటం జరిగినంది. ఈ సమావేశం లో... విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు తైనాల విజయకుమార్, సమన్వయకర్తలు శ్రీ కె.కె.రాజు , తిప్పల నాగిరెడ్డి , కొలగురువులు, పార్టీ సీనియర్ నాయుకులు శ్రీ చిక్కోకుల వెంకట రావు , శ్రీ సనపల చంద్ర మౌలి , కొయ్య ప్రసాద్ రెడ్డి , అనుబంధ విభాగం అధ్యక్షులు శ్రీమతి పిలా వెంకటలక్ష్మి , శ్రీమతి గరికన గౌరీ , కొండా రాజీవ్ గాంధీ, బి.కాంత రావు , బర్కత్ అలీ, కలిదిండి బద్రినాద్ , ఎస్.వాస్, శ్రీ బాకి.శ్యాం కుమార్ రెడ్డి, పూర్ణ , పార్టీ నాయుకులు శ్రీ అల్లా శ్రీనివాస్ , శ్రీమతి సాడి పద్మా రెడ్డి పాల్గొన్నారు.

**ఈ సహాయం అందిచిన వారిలో ....**

| | | | |
|---|---|---|---|
| 1, | మళ్ళ విజయ్ ప్రసాద్, | నగర అధ్యక్షుడు | 2,25,000.00. |
| 2. | కె కె రాజు | ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త | 2,00,000.00 |
| 3 | చొక్కాకుల వెంకట రావు | పార్టీ సీనియర్ నాయుకులు | 1,00,000.00 |
| 4 | వంశీ కృష్ణ శ్రీనివాస్ | సమన్వయకర్త, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం | 1,00,000.00 |
| 5 | బొకం శ్రీనివాస్ రావు | పార్టీ సీనియర్ నాయుకులు | 1,00,000.00 |
| 6 | తిప్పల నాగిరెడ్డి | సమన్వయకర్త , గాజువాక నియోజకవర్గం | 1,00,000.00 |
| 7 | తైనాల విజయకుమార్ , | విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు | 50,000.00 |
| 8 | కోలా గురువులు | సమన్వయకర్త, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం | 50,000.00 |
| 9 | అక్కరమని విజయనిర్మల | సమన్వయకర్త, భీమిలి నియోజకవర్గం | 50,000.00 |
| 10 | సనపల చంద్ర మౌళి | రాష్ట్ర పార్టీ కార్యదర్శి | 50,000.00 |
| 11 | పిలా వెంకట లక్ష్మి | పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు | 50,000.00 |
| 12 | గరికిన గౌరి | నగర మహిళా అధ్యక్షురాలు | 30,000.00 |
| 13 | కొయ్య ప్రసాద్ రెడ్డి | పార్టీ సీనియర్ నాయుకులు | 25,000.00 |
| 14 | కొండా రాజీవ్ గాంధీనగర | యువజన విభాగం అధ్యక్షులు | 15,000.00 |
| 15 | ఉరుకూటి అప్పారావు | రాష్ట్ర పార్టీ కార్యదర్శి | 10,000.00 |
| 16 | రవి రెడ్డి | రాష్ట్ర అదనపు కార్యదర్శి | 10,000.00 |
| 17 | జాన్ వెస్లీ | పార్టీ సీనియర్ నాయుకులు | 10,000.00 |
| 18 | ఐ.హే ఫరూఖ్ | కోస్తా మైనారిటీ విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 19 | షరీఫ్ | నగర మైనారిటీ విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 20 | బర్కత్ అలీ | నగర ప్రచారం విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 21 | కలదిశీడి బద్రరీనాథ్ నగర | వై.యస్.ఆర్ టి.యు.సి విభాగం అధ్యుక్షులు | 10,000.00 |
| 22 | ఎస్.శ్రీనివాస్ | నగర పార్టీ సేవధాల్ విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 23 | కాళిదాస్ రెడ్డి | నగర న్యాయ విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 24 | బాకీ శ్యాం కుమార్ రెడ్డి | నగర వాణిజ్య విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 25 | బి కాంత రావు | పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు | 10,000.00 |
| 26 | పూర్ణనంద శర్మ | పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు | 10,000.00 |
| 27 | సన్నీ కృష్ణ (ఆల్ఫా ) | నగర అధికార ప్రతినిధి | 10,000.00 |
| 28 | అళ్ళ శ్రీనివాస్ రావు | నగర పార్టీ కార్యదర్శి | 10,000.00 |
| 29 | పక్కి దివాకర్ | రాష్ట్ర అదనపు కార్యదర్శి | 5,000.00 |
| 30 | మసిపోగు రాజు | రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి | 5,000.00 |
| 31 | అళ్ళ శివ గణేష్ | రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి | 5,000.00 |
| 32 | బోని శివ రామకృష్ణ | నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు | 5,000.00 |
| 33 | సాడి పద్మా రెడ్డి | 14 వ వార్డు మహిళా నాయుకురాలు | 5,000.00 |
| | | మెత్తం | 13,10,000.00 |

## కవి సమయం

### అప్పుడు-ఇప్పుడు

దేశం- ఎంతముందుకు పోతుందీ
ఒకసారి వెనుకకు చూస్తే;
కాలం-ఎంతవేగం పరుగులు తీస్తుంది
ఒకసారి ముందుకు చూస్తే;
డిగ్రీలు చదవాలంటే,
పట్టాలు పొందాలంటే;
దేశంలో ఏ మూలకోవెళ్ళి చదవాలి
పొయ్యి దగ్గర ఆకుమడిలా
కాలేజీలు వెలిసాయి ...॥దేశం॥
పొయ్యి మీదకు అన్నీ ఉన్నా!
పొయ్యి క్రిందకు కర్రలు లేకున్నా!
పస్తులుండవల్సిందే!
అవి-ఇవి లేకున్నా!
ఆడర్ ఇస్తే ఆహారపదార్థాలు
ఇంటికే వస్తున్నాయి ...॥దేశం॥
చచ్చే వారానికి -వార్త అందేది
ప్రాణం... పోగడ - మనష్యులు రాకడ
చిటికలోనే జరిగిపోతుంది ...॥దేశం॥
నీటి కోసం-ఏటికి
నిండు శూలాలు - దొంతే కూడలతో
పర్లాంగుల దూరం వెళ్లేది
పరుగులు తీస్తూ గంగమ్మ
ఇంటికి వస్తుంది ...॥దేశం॥
అమావాస్య-పౌర్ణమి
విడి-విడిగా కన్పించేవి
సౌర విద్యుత్ వచ్చి
పగలు-రాత్రి తేడా లేకుండా
వెలుగులు -జిలుగులు చేస్తుంది
...॥దేశం॥
లక్షా! కోటి మాట వినడమే తప్పా!
చూసేది లేదు
లక్షా! కోటి-డాలరు-మిలియన్స్
చూస్తున్నారు- గలా గలా ఆడిస్తున్నారు
...॥దేశం॥
నిన్న లేదు- మొన్న పెళ్లైనట్లుంది
అంత వేగంగాతేమిటి?
షష్టిపూర్తి ఏమిటి?
రిటర్నమెంట్ ఏమిటి?
ఏం అనుభవించానని--చ॥చా
...॥దేశం॥

రచన : ఎల్ సిద్దూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం

| మాసం : శ్రావణ ; తిథి : ద్వాదశి ఉ.10.16; ఉత్తరాషాడ పూర్తి; మ.వ.1.52ల 3.38. | గురువారం 23-08-2018 |
|---|---|

**మేషం** : స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. ఖర్చులు మీ రాబడికి తగినట్లు గానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి.

**వృషభం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది.

**మిధునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి.

**కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది.

**సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది.


**ధనుస్సు** : దంపతుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాం తరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది.

**మకరం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుం టారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది.

**కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది.

**మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. సిమెంటు, ఇనుము, కలప వ్యాపారస్తులకు కలసిరాగలదు. స్త్రీలకు ఆరోగ్యంలో మెల కువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు.

# సాయిబాబా చిన్న కథలు



### ఆరాధన

ఉద్దాలకుడు పరుగు పరుగున పోయి చూడగా రాధ పటము వెనుక, అంతకు మునుపు చూడని గూడు కనబడింది. అక్కడ ఒక గుడ్డ పీలిక మూట వున్నది. ఆ మూట విప్పి చూచితే గాజుల వ్యాపారికి ఇవ్వవలసినంత పైకము మాత్రమే ఉన్నది. బయటకు వచ్చి వ్యాపారికి డబ్బు ఇచ్చాడు. వ్యాపారి "అయ్యా! ఆ అమ్మాయి మోసం చేసే వ్యక్తి కాదని నేను అనుకున్నాను. అదే నిజమయింది. ఆమె చెప్పినట్లే సొమ్ము దొరికింది. నాకు సెలవు ఇప్పించండి" అన్నాడు. ఉద్దాలకుడు గాజుల వ్యాపారి పాదములపై బడి "అయ్యా! ఎంత భాగ్యశాలివి. నా రాధా దేవి నీకు ప్రత్యక్షమై నీ చేత గాజులు తొడిగించుకున్నదా! ఆమె నా ఆరాధ్య దైవం. ఆమె నిన్ను నా వద్దకు పంపింది. ఆహా! నీవు ఆమెను నీవు కళ్ళారా చూశావు. రా! నాతో నదీ తీరానికి రా! నేను అమెను చూడాలి. ఆమె స్పర్శన, దర్శన, సంభాషణ భాగ్యం పొందిన నీవు ధన్యుడవు." అన్నాడు.


ఇరువురూ నదీ తీరం చేరి గట్టుపై నిలుచున్నారు. ఆమె ఎక్కడా కనిపించలేదు. ఉద్దాలకుని బాధ వ్యాపారి చూడలేకపోయినాడు. ఆ వ్యాపారి కంటి ధారలు కారుస్తూ నీటి వైపే చూస్తున్నాడు. హఠాత్తుగా మోచేతి వరకు మెరిసే గాజులతో ఒక దివ్య హస్తం పైకి లేచింది. ఉద్దాలకుడు ఆ సుందర హస్తాన్ని చూస్తూ పరవశించిపోయాడు. ! ఆ హస్తము నన్ను పిలుస్తూ ఉందా! లేదా అభయమిస్తున్నదా అనే దివ్యానుభూతికి లోనై " అమ్మా! అమ్మా!" అంటూ అక్కడే ప్రాణాలు వదిలాడు. అతని ఆత్మ శక్తి దివ్య జ్యోతిలో చేరిపోయింది. భక్తుని భావాకారమే భగవంతుని రూపం. ఆర్తితో, ఆవేదనతో ఏ రూపములో ఆరాధిస్తే, ఆ రూపముగానే భక్తునికి భగవంతడు దర్శనమిస్తాడు. అనుగ్రహిస్తాడు.

### కృష్ణ - తృష్ణ

ఒకసారి రుక్మిణి, సత్యభామ కృష్ణున్ని ఈ విధంగా ప్రశ్నించారు. " స్వామీ! ధర్మరాజు, భీష్మాచార్యులు వంటి మహనీయులుండగా, మీరెందుకు ఎప్పుడూ ద్రౌపదిని ప్రత్యకంగా చూస్తారు! ఆమె ఒక్క పిలుపునకు పలుకుతారు! అమె అంత భక్తులారా?" దానికి కృష్ణుడు చిరునవ్వుతో "ఎప్పుడో ఒక రోజు మీరే తెలుసుకుంటారులే ఆ రహస్యం" అని మెత్తగా జవాబిచ్చాడు. ఒక రోజు ద్రౌపదిని చూడడానికి శ్రీకృష్ణుడు రుక్మిణి, సత్యభామలతో వెళ్లాడు. అప్పుడు ద్రౌపది తన శిరోజములను విప్పి చిక్కు తీసుకుంటున్నది. ఆమె కేశములు కడు దీర్ఘములు. శ్రీకృష్ణుడు రుక్మిణీ, సత్యభామలతో " మా చెల్లెలు చిక్కు తీసుకోవడానికి చాలా శ్రమపడుతోంది. కొంచెం సహాయం చేయవచ్చు కదా.! అన్నాడు. వెంటనే వారిద్దరూ చెరొకపక్క నిలుచుకుని, కేశములను సగముగా చేసుకుని చిక్కు తీయడం ప్రారంభించారు. ఒక్కొక్క వెంట్రుక నుంచి " కృష్ణ , కృష్ణ అను శబ్దము వినచ్చినది. వారు సంభ్రమాశ్చర్యాలతో శ్రీకృష్ణుని వైపు చూచారు. ద్రౌపదికి కృష్ణునిపై ఉన్న అనన్య భక్తి అర్థమయింది అన్నట్లు చిరునవ్వులు చిందిస్తూ, ఏమీ తెలియని అమాయకుని వలే చూచూడా కృష్ణమూర్తి.

... సశేషం

## సంకీర్తన



# ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి జేసీ హామీ



విశాఖపట్నం: ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యలపై ఎన్ఎఒబి నిర్వాసితుల సంక్షేమ సంఘం, సిపిఎం నాయకుల నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ సృజన, ఎన్ఎఒబి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌రెడ్డి, అనకాపల్లి ఆర్‌డిఓ చంద్రకళ చర్చలు జరిగాయి. కలెక్టరేట్‌లోని వీడియో సమావేశం మందిరంలో మంగళవారం దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో నిర్వాసితుల సమస్యలు చర్చకొచ్చాయి.

చర్చకొచ్చిన వాటిలో 2011లో చేసిన ఒప్పందాల్లోని పెండింగ్ ప్యాకేజీలను పరిష్కరిస్తామని జెసి హామీ ఇచ్చారు. నేవీ కాలనీలో తాగునీరు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. నిర్వాసితుల పిల్లలకు పంచదార్లలో రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు స్థలం గుర్తించామన్నారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామన్నారు. ఆర్ కార్డులు, ప్రవేశకార్డులు వెంటనే పంపిణీ చేస్తామన్నారు.

అధికారులతో జరిగిన చర్చల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. నరసింగరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం, సిపిఎం రాంబిల్లి మండలం కార్యదర్శి జి.దేముడు నాయుడు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగరాజు, వాడనర్సాపురం గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, ఎంపిటిసిలు సిహెచ్.దేముడు, కె.రామకృష్ణ, కొత్తపట్నం గ్రామ మాజీ సర్పంచ్ సిహెచ్. సత్యన్నారాయణ, సిహెచ్. నూకరాజు గ్రామ పెద్దలు వై.రమణ, వై.అప్పలరాజు, నేవీ కాలనీ నాయకులు నేతల నాగేశ్వరరావు, గ్రామపెద్దలు మాతా కాసులు, కర్రి శ్రీను, కొత్తపేట, చినకళవలా పల్లి మాజీ సర్పంచ్ ఎం. రాజుబాబు, వి. శ్రీరంగమూర్తి, జె. సత్యన్నారాయణ, గ్రామపెద్దలు పి.బాబూరావు, డి.కృష్ణ, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొవిరి అప్పలరాజు డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



గాజువాక: పారిశ్రామికప్రాంతంలో బుధవారం ఘనంగా బక్రీద్ వేడుకలను జరిగాయి. దర్గాలకు వెళ్ళి ముస్లీంలు ప్రత్యేక ప్రార్థలను చేసారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలను తెలిపుకున్నారు. బి.సి రోడ్డులోని ఈద్గా మైదానంలో నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ అంటే త్యాగానికి ప్రతీకని అన్నారు. ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలను తెలిపారు. ముస్లీంల అభివృద్ధికి తెదేపా ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ముస్లీంలకు దులవాన్ పథకం ద్వారా రూ.8000 అందజేయడం జరుగుతుందని అన్నారు. మైనార్టీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫీ, అబ్దుల్ అజీమ్, ఇషాక్, బాషా, మదినావలి, గౌషియా మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరదబాధితులకు సిపిఐ(యం) సహాయం

విశాఖపట్నం : కేరళ వరద బాధితులకు సిపిఎం పార్టీ గ్రేటర్ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యంలో 15 లక్షల విలువ గలిగిన బియ్యం, చీరలు, దుప్పట్లు, బిస్కట్స్, ఇతర వస్తువులు లారీతో కేరళ పంపిస్తున్నామని సిపిఐ (ఎం) నగర కార్యదర్శి గంగారావు పేర్కొన్నారు. ఇవన్నీ విశాఖ ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు విరాళంగా ఇచ్చినవి. వీరందరికీ సిపిఐ(ఎం) ధన్యవాదాలు తెలుపుతున్నదని అన్నారు.

ఇప్పటికే విశాఖ నగర ప్రజానీకం పెద్ద ఎత్తున కేరళ వరద బాధితులను ఆదుకున్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు ఒకరోజు వేతనాన్ని ఇచ్చారు. ప్రజలు, వివిధ సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు కూడా స్పందించి విరాళాలు పంపించాయి. ఇది మానవత్వానికి నిదర్శనం. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రంగా నష్టపోయిన కేరళను ఆదుకోవడంలో తీవ్ర వివక్షత చూపింది. కనీసం 2,800 కోట్లు తక్షణ సహాయం కోరగా కేవలం 600 కోట్లు మాత్రమే ప్రకటించారు. రెండోవైపు కష్టాల్లో ఉన్న కేరళ ప్రజానీకంపై బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు తీవ్ర ఆకృత్యంతో తప్పుడు ప్రచారానికి పూనుకున్నాయి. ఇది మానవ హేయమైన చర్య అని విమర్శించారు.

# జగన్ పాదయాత్రను విజయవంతం చేయండి



అనకాపల్లి : ఈనెల 27 న అనకాపల్లిలో అడుగుపెడుతున్న వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలని, ఆ పార్టీ నాయకులు సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన గాంధి నగరంలో ఆయన నివాసంలో నియోజకవర్గ కార్యకర్తలు నాయ కులతో ఆయన మాట్లాడారు. 27 సాయంత్రం మూడు గంటలకి అనకాపల్లి లో అడుగు పెడుతున్నారని బైపాస్ నుంచి నెహ్రు చౌక్ జంక్షన్ వరకు జగన్ పాదయాత్ర చేపట్టి నాలుగురోడ్ల జంక్షన్‌లో భారీ బహి రంగ సభ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు.

ఆ రోజు రాత్రి అనకాపల్లి బసచేసి, మరుసటి రోజు మామిడపాలెం వరకు 15 కిలోమీటర్ల మేర ఆయన పాదయాత్ర చేయబడతారని ప్రజా సమస్యలు తెలుసు కుంటారని, అక్కడితో అనకాపల్లి నియోజకవర్గం జగన్‌పాదయాత్ర ముగుస్తుందని, అన్నారు. ఈ పాదయాత్రలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, జాజుల రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు, పాలమరశెట్టి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యముంటేనే అవకాశాలు రత్న శేఖర్

ఆరిలోవల : అవసర విద్యతో పాటు తగిన నైపుణ్యముంటేనే నేటి పోటీ ప్రపంచంలో మనుగడ సాధ్యమని ప్రభుత్వరంగ ఇంధన సంస్థ బామర్ లారీ లిమిటెడ్ కు చెందిన మానవ వనరుల శాఖ నిర్దేశకుడు రత్న శేఖర్ అన్నారు. బుధవారం నాడు ఆయన ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో పెట్రోలు బంకు ఆపరేటర్ల రెండవ బ్యాచ్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇన్స్టిట్యూట్ నిర్వహిస్తున్న హిందుస్తాన్ పెట్రోలియం కు చెందిన డైరక్టరు పుష్ప్ కుమార్ జోషీతో పాటు ఇతర ఆయిల్ కంపెనీల ప్రతినిధులు ఇన్స్టిట్యూట్ ను సందర్శించి పనితీరును పరిశీలించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులతో సంభాషించి వారి ఆకాంక్షలను తెలుసుకున్నారు. కష్టపడే తత్వం, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే స్థైర్యం వున్నప్పుడే మనిషికి విజయం సిద్ధిస్తుందని వారు విశదీకరించారు. ఇన్స్టిట్యూట్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. 400 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేరళ ప్రజల సహాయార్థం విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే పల్లా



గాజువాక: కేరళలో వరదబాదితులకోసం స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సుమారు రూ. 12లక్షలను సేకరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల కేరళ ప్రజలు సర్వం కోల్పోయారని ఆవేదనలను వ్యక్తం చేసారు. అటువంటి కష్టం ఉన్న వారిని ఆదుకోవడం మనకర్తవ్యంమని అన్నారు. విరాళాల ద్వారా రూ. 12లక్షలను సేకరించామని వాటిని ఆ ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా, గొల్లపల్లి సుబ్రమణ్యం, శైలజా కొండయ్య, ఆదర్శ పబ్లిక్ స్కూల్, గాజువాక వైన్ షాపు అషోసియోషన్‌లు ఒక్కొక్కరు లక్ష చొప్పున, బెస్ట్ వెస్టరన్ రామచంద్ర హెూటల్ రూ.50వేలు, టిడిపి నాయకులు, గాజువాక ప్రజలు రూ.6లక్షల50వేలుతో మొత్తం 12లక్షల నగదు సేకరించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ మానవత్వంతో కేరళకు సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.63,500 వితరణ



విశాఖపట్నం: కేరళ వరద బాధితుల సహాయార్థం రూ.63,500 (అరవై మూడువేల అయిదువందల రూపాయలు) జివియంసి జోన్-3 యుసిడి అధికారులు, సిబ్బంది మరియు 19, 20, 23, 24, 25, 26 వార్డుల కు చెందిన స్వయం సహాయ సంఘాలు అందజేసినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పి.డి యుసిడి డి.శ్రీనివాసన్ కమిషనర్ హరినారాయణన్‌కు చెక్కును బుధవారం అందజేశారు. దానిలో నగదుగా రూ.37,500 కాగా 26వేల రూపాయలను చెక్కు రూపంలో అందజేసినట్లు పేర్కొన్నారు.

# ఫోర్బ్స్ జాబితాలో పీవీ సింధు అత్యధిక మొత్తంలో సంపాదిస్తోన్న క్రీడాకారిణుల జాబితా విడుదల

దిల్లీ: భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. తాజాగా ఫోర్బ్స్ ప్రపంచంలో అత్యధిక మొత్తంలో సంపాదిస్తోన్న క్రీడాకారిణీల జాబితాను ప్రకటించింది. ఇందులో పీవీ సింధు ఏడో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి టాప్-10లో నిలిచిన ఏకైక క్రీడాకారిణి సింధు కావడం విశేషం. అంతేకాదు టెన్నిస్ క్రీడాకారిణులు కాకుండా కేవలం ఇద్దరు మాత్రమే ఈ జాబితాలో టాప్-10లో నిలవగా... ఇందులో సింధు ఉండటం మరో విశేషం.

అమెరికా అగ్రశ్రేణి టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. సెరెనా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవడం ఇది వరుసగా మూడోసారి. గత ఏడాది బిడ్డకు జన్మనివ్వడం వల్ల కొంతకాలం టెన్నిస్‌కు దూరమైన సెరెనా ఈ ఏడాది మార్చిలో తిరిగి ఆడటం మొదలుపెట్టింది. టోర్నీలు ఆడటం ద్వారా అందుకునే ప్రైజ్‌మనీతో పాటు వాణిజ్య ఒప్పందాల ద్వారా వీరు అందుకుంటున్న మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని ఫోర్బ్స్ ఈ జాబితాను తయారు చేసింది.

టాప్-10 చోటు దక్కించుకున్న క్రీడాకారిణులు..
వారు అందుకుంటోన్న మొత్తం(అమెరికా డాలర్లలో):

1. సెరెనా విలియమ్స్ - టెన్నిస్ - 18.1 మిలియన్లు
2. కరోలిన్ వొజ్నాకి- టెన్నిస్ - 13 మిలియన్లు
3. స్లోనే స్టీఫెన్స్ - టెన్నిస్ - 11.2 మిలియన్లు
4. గార్బిన్ ముగురుజ - టెన్నిస్ - 11 మిలియన్లు
5. మరియా షరపోవా - టెన్నిస్ - 10.5 మిలియన్లు
6. వీనస్ విలియర్స్ - టెన్నిస్ - 10.2 మిలియన్లు

# ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేత



కంచరపాలెం : ఇటివలే కీళ్ల వ్యాది తో బాధపడుతున్న జీవీఎంసీ 41 వ వార్డు అశ్వని పాలెం కు చెందిన చంద్ర శేఖర్ ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు అతడి వైద్య సహాయార్థం 1 లక్ష 40 వేల చెక్కును పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు బుదవారం ఉదయం అతడి నివాసం వద్ద అందజేసారు .

ప్రజలకు చేయుతనిచ్చే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

కార్యక్రమంలో టీడీపి వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాద్, పెంటకోట అజయ్ బాబు , కార్తిక్ కుట్టా తదితరులు పాల్గున్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

భక్తి శ్రద్ధలతో ఈద్ ల్ జోహా నమాజ్ ...
ఈద్గా వద్దకు భారీగా తరలివెళ్లిన ముస్లింలు ...



విశాఖపట్నం : జీవీఎంసీ 40వ వార్డు పరిది మర్రిపాలెం , పరిసర ప్రాంతల్లో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈమేరకు బక్రీద్ వేడుకలను పురస్కరించుకుని మర్రిపాలెం మస్జీద్ -ఈ -అల్ ఫత్ , డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ -అల్ ఖదీర్ మస్జిద్‌లో వేకువ జాము ముస్లింలు నమాజులు ఆచరించారు.

వేడుకల్లో బాగంగా మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద నున్న ఈద్గా (ప్రార్థన స్థలం ) వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఈద్ ల్ జోహా నమాజ్ ఆచరించారు. హిమామ్ (ముస్లిం మత గురువు) తక్రిర్ పఠించారు.

అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభకాంక్షలు తెలుపుకున్నారు చిన్నారులు సంప్రదాయ దుస్తులతో కనువిందు చేసారు .

# కేరళ వరద బాధితులను ఆదుకోండి .. జియ్యాని శ్రీధర్ ..




కంచరపాలెం : ఇటీవల కేరళలో వచ్చిన వరదలు కారణముగా అక్కడున్న సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని స్థానిక జీవీఎంసీ 42 వార్డుమాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ అన్నారు .ఈ మేరకు శాంతినగర్ యూత్ ఆధ్వర్యములో కేరళ వరద బాధితులకు బిస్కెట్ల పంపిణి కార్యాక్రమం బుధవారం శాంతినగర్‌లో నిర్వహించారు.

ఈ మేరకు ఈ కార్యక్రమంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమంలో భాగంగా కేరళ కళ సమితి అధ్యక్షుడు ఏ ఆర్ జి ఉన్నితన్ సుమారు 800 బిస్కట్ ప్యాకెట్లను యూత్ సభ్యుల చేతులమీదుగా అందచేశారు. బిస్కెట్లను త్వరతిగతిన కేరళకు రవాణా చేసి వారికి అందిస్తామని ఈ సందర్భంగా కేరళ కళా సమితి సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రములో కేరళ కళ సమితి కార్యదర్శి తహంగాచ, కోశాధికారి మనోజ్ కుమార్ మాజీ అధ్యక్షుడు విజయ్ కుమార్, జియ్యాని మారుతీ, జయాని విజయ్, మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కళాశాల ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఇంటిని చుట్టుముట్టిన విశాఖ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఒకేషనల్ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపులపై
# సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలి

విశాఖపట్నం : డాబాగార్డెన్స్‌లో ఉన్న విశాఖ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన లైంగిక వేధింపులపై సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జి.వి.యం.సి.గాంధీ బొమ్మ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ విశాఖ పార్లమెంటు అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ విద్యా బుద్ధులు చెప్పాల్సిన డైరెక్టర్లు, లెక్చరర్స్ కీచకులుగా ఉండడం దురదృష్టకరమని, విశాఖ ఒకేషనల్ డైరెక్టర్, సిబ్బంది విద్యార్థినులపై చేసిన లైంగిక వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, తక్షణమే ఈ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి. విద్యార్థినులపై వేధింపులకు పాల్పడ్డ డైరెక్టర్‌ని కఠినంగా శిక్షించాలి. తద్వారా భవిష్యత్‌లో ఎవరు ఇలాంటి తప్పులు చేయరని అన్నారు.

అలాగే నగరంలో బయటకురాని ఇలాంటి వేధింపుల కళాశాలలు ఎన్ని ఉన్నాయో వాటిపై విచారణ జరిపించి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ కళాశాల గుర్తింపును రద్దుచేసైనా సరే ప్రత్యామ్నాయంగా వేరే కళాశాలలో వీరికి అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, నగరంలో ఉన్న కళాశాలలన్నింటి దగ్గర పోలీసులను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బి.కాంతారావు, అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగం అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, ఎమ్.కళ్యాణ్ మరియు విద్యార్థి నాయకులు సన్నపు కుమారస్వామి, జగదీష్, ప్రసాద్, బాబా, జీవన్, జాతి తంబయాన్, క్రాంతికిరణ్, అనిల్, జీవన్, అంబేద్కర్, శ్రీకాంత్, లీలాకృష్ణ, రంజిత్, చిన్నబాబు, శ్రీను, బాలాజీ, మణికంత, గౌరీశంకర్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏజన్సీలో దోమలతో విలవిల లాడుతున్న గిరిజనులు

అనంతగిరి : ఏజన్సీ ప్రాంతంలో ఎన్నడూ లేనంతగా దోమలు పెరగడంతో గిరిజనులు జ్వరాలుతో విల విల లాడుతున్నారు .గిరిజన ప్రాంతంలో ఎప్పుడూలేనంతగా దోమలు పెరిగిపోవడంతో గిరివాసులు దోమకాటుకు గురి అవుతున్నారు దోమకాటు వలన గిరిజనులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ బారిన పడి అనారోగ్యానికి గురిఅవుచున్నారు అలాగే కూలిపని చేసుకుని సంపాదించుకున్న డబ్బులను ఆసుపత్రి పాలు చేసుకోవలసి వస్తుంది ఇటీవలన నిర్మించిన మరుగుదొడ్లు పై గిరిజనులు కు అవగాహన లేకపోవడం వలన కూడా దోమలు పెరగడానికి ఒక కారణం దీనిపై అదికారులు చొరవ తీసుకొని దోమల నివారణ మార్గం క్షేత్ర స్థాయిలో చేపట్టాలని గిరిజనులు కోరుచున్నారు ఇటీవల దోమలమందులు పిచికారీ చేసినా కురిసిన వర్షాలవలన మందు వర్షానికి కొట్టుకు పోయి పలితం లేకుండా పోయింది అధికారులు స్పందించి దోమలు నివారణకు చర్యలు తీసుకోవలని గిరిజన వాసులు కోరుచున్నారు.

## చంద్రన్న పెళ్లికానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 23వ వార్డు కృష్ణాకోలనీలో బుధవారం వివాహం చేసుకుంటున్న గోగాడ దివ్య మరియు బి.ఏసుబాబుకి 35,000/-లు చంద్రన్న పెళ్లికానుక డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, కళ్యాణ మిత్ర చింతపల్లి ఎలమాజి చేతులమీదుగా అందజేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవ్ కుమార్, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో చంద్రన్న నాటక వారోత్సవాలు




విశాఖపట్నం: రాష్ట్రంలో నాటక కళను అభివృద్ధి చేయడానికి, కళాకారులను ప్రోత్సహించడానికి 13 జిల్లాల్లో చంద్రన్న నాటక వారోత్సవాలు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నాటక సంస్థలను, కళాకారులను ప్రోత్సహిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ నెలకొల్పిందన్నారు. దీనికి రాష్ట్రంలో ఉన్న నాటక కళాకారులందరి తరుపున సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.

నాటక అకాడమీ తరపున వెబ్‌సైట్ నెలవారి పత్రికను నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. అలాగే అకాడమీ తరపున రాష్ట్రంలో ఉన్న నాటక కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇటీవల నూతనంగా అకాడమీ ఎంపికైన సభ్యులు చలసాని కృష్ణ ప్రసాద్, బడే శ్రీరాములునాయుడు, డి.హేమ వెంకటేశ్వరి, నాటక సంస్థల ప్రతినిధులు నాగనబోయిన నాగేశ్వరరావు, నాంచారయ్య, శివ ప్రసాద్, శివజ్యోతి, రాపేటి అప్పారావు, నవరస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ద్వారా పేదలను ఆదుకోండి
### చిరంజీవి అభిమానులకు వైయస్సార్ పిలుపు



విజయనగరం: మెగాస్టార్ చిరంజీవి అభిమానులు సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహణ ద్వారా పేదలను ఆదుకోవాలని విజయనగరం నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, అవనాపు విజయ్‌లు కోరారు.హీరో చిరంజీవి 63వ జన్మదినం సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘం గౌరవ అద్యక్షులు ఒమ్మిశ్రీను అద్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలను విక్రమ్, విజయ్‌లు బర్త్‌డే కేక్ కట్‌చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమానులు రక్తదాన శిభిరాలు నిర్వహించి ప్రాణదానం చేయాలని కోరారు.

కార్యక్రమంలో వైసిపి నాయకులు మెగా అభిమాన సంఘం నాయకులు ఒమ్మిశ్రీను, పిన్నింటి చంద్రమౌళి, ముల్లు త్రినాధ్, పిలకా శ్రీను, పిళ్లా రామకృష్ణ, గంటా సూర్యారావు, పతివాడ వెంకటరావు, పడగల శ్రీను, పైల పెద్ద, శ్రీను, రెడ్డి రామ్ము, తోటమధు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలు

విజయనగరం : ప్రపంచ ఫొటోగ్రఫీ డే 2018 పునస్కరించుకుని రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నామని సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు విభాగాల్లో నిర్వహిస్తున్న ఈపోటీల్లో మొదటి కేటగిరి కింద ప్రభుత్వ పథకాలైన నవ నిర్మాణ దీక్ష, జలసిరి, ఏరువాక, రెండవ కేటగిరిలో చంద్రన్న పెళ్ళి కానుక, గ్రామీణ గృహనిర్మాణం, ఎన్టీఆర్ పిచను, మూడవ కేటగిరిలో ఆంధ్రప్రదేశ్‌పై న్యూస్‌పిక్చర్ ఉంటాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 25వేల రూపాయలు, రెండవ బహుమతి 15వేల రూపాయలు, మూడవ బహుమతి 10వేల, కన్సొలేషన్ బహుమతులుగా 5వేల రూపాయలు చొప్పున 10 మందికి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పోటీలకు ఫొటోలు పంపించేవారు 8/12, 10/12 సైజు కలర్ ఫొటోలను ప్రతి అంశానికి సంబంధించి ఐదు ఎంట్రీల వరకు పంపించవచ్చని తెలిపారు. ప్రతి ఫొటో వెనుక భాగంలో థీమ్/కాన్సెప్ట్ వ్రాయాలని ఫొటోగ్రాఫర్ పేరు, చిరునామా, మొబైల్ నెంబరు, సెల్ఫ్ డిక్లరేషన్, టైటిల్ ఉండాలన్నారు. 2017 ఆగష్ట తర్వాత ఆంధ్రప్రదేశ్ పరిధిలో తీసిన ఫొటోలను మాత్రమే అర్హతగా పరిగణిస్తామన్నారు.

బెస్ట్ న్యూస్ పిక్చర్‌ఆఫ్ ఎ.పి. ఎదైనా దిన పత్రికలో గాని, జర్నల్‌లో గాని ప్రచురిత మైనవిగా మాత్రమే సంబంధిత వివరాలు ఫొటో వెనుక భాగంలో వ్రాసి అందుకు సంబంధించిన ప్రెస్‌క్లిప్పింగులు కూడా జత చేయా లన్నారు. డిజటల& మిక్సింగ్ కంప్యూటర్ మిక్సింగ్ ఫొటోలు, గతంలో ఏదైనా పోటీలకు పంపిన ఫొటోలు ఈ పోటీలకు అర్హత కాదు. ఆసక్తి కలిగిన వారు పంపనున్న అన్ని ఫొటోలలో ఓరిజనల్ పనితనం కనబడాలని, పోటీలకు పంపిచంచిన ఫొటోలు తిరిగి పంపబడవని ఆయన స్పష్టం చేశారు.

## వైద్య సహాయం అందక గిరిజన మహిళ మృతి

అనంతగిరి : తీవ్రమైన కడుపునొప్పితో గిరిజన మహిళ మృతిచెందింది మండలంలో ఎగువ శోభ పంచాయతీ పోర్న్ పోడోర్ గ్రామానికి చెందిన సాగరలక్మి(29) మంగళవారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పితో భాధపడుతూ కడుపు నొప్పి ను తాళలేక రాత్రి 10:30గంటలకు మరణించింది అయితే కడుపు నొప్పితో బాధ పడుతుండగా భర్త సన్యాసి ఆరోగ్య కేంద్రానికి అనంతగిరి మండలకేంద్రానికి వైద్యం నిమిత్తం తీసుకెళ్లడానికి ప్రయత్నించినప్పటికీ పొర్న పొద ర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందున రాత్రి సమయంలో కావడిలో మోసుకొని వెళ్ళాడానికి వీలు కాకపోవడంతో రహధారి సౌకర్యం లేని కారణంగా ఒక నిండు ప్రాణం బలి తీసుకుందని రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన ఇంకెన్ని ప్రాణాలు పోతాయో,అని గిరిజనులు వాపోతున్నారు ప్రభుత్వ అధికారులు మా సమస్యలుఎప్పుడు గుర్తిస్తారో ఎప్పుడు న్యాయం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోలన చెందు తున్నారు.అలాగే ఆగ్రామంతోపాటు దిగువసోబా గాడుగుడా గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యం లేక పోర్న్ పోదోర్ జరిగిన పరిస్థితి మళ్ళీ పునరావంతం కాకుండా ముందు చూపు తో అధికారులు పరిష్కార మార్గం చూపాలని స్థానికులు కోరుచున్నారు అధికారులకు రోడ్డు సౌకర్యం అందించాలని అధికారులకు పలు మార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించు కోలేదని స్థానిక నాయకులు వాప్ అవుచున్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి రోడ్డు సమ స్యను పరిస్కారించి గిరిజనులను కాపాడాలని డిమాండ్ చేశారు మహిళ చావుకు మండల స్థాయి అధికారులే భాద్యులని కుమార్, అప్పన్న, దొడక బుద్దు పంగి నాగేశ్వరావు బిమన్న లు దీంమాండ్ చేస్తున్నారు.

## త్యాగానికి సాక్ష్యం : బక్రీద్‌కు సలాం



విజయనగరం: సుమారు రెండువేల ఏళ్ళ క్రితం హజరత్ ఇబ్రహీం ప్రవక్త వారి త్యాగానికి నిదర్శనంగా ఈదుల్ జుహా (బక్రీద్)ను నేటిదాకా ఇస్లాం సాంప్రదయానుసారం పండుగలా జరుపుకుంటున్నారు. దైవానికి ఇష్టమైన వాటిని సమర్పించేందుకు దైవం పెట్టిన పరీక్షలో కన్న కొడుకును కూడా త్యాగం చేయటానికి సిద్ధపడిన ఆ మహనీయుని త్యాగనిరతికి సాక్ష్యంగా ..భగవంతుడే తన ఆజ్ఞను మార్చుకుని ఆ మహనీయునికి ప్రసన్నమైన రోజుగా బక్రీద్‌కు తరతరాలుగా ప్రాముఖ్యత సంతరంచుకుంది. కేవలం త్యాగమే కాదు, సాటివారిపట్ల కరుణ, దయ, సోదర భావం, ఇతరుల కష్టాల్లో తానుకూడా భాగస్వామియై ధైర్యాన్ని కలిగించడం, దాన గుణం ఎన్నో మానవీయ గుణాలకు నిదర్శనం బక్రీద్. ప్రత్యేక ప్రార్ధనలతో ఈద్‌గాహ్, మసీదుల్లో ముస్లిం సోదరుల భక్తిపారవశ్యంతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్థానిక బాబామెట్టలోని హజరత్ ఖాదర్ వలి బాబా (ర.అ) వారి దర్బార్ షరీఫ్‌లో ఉద యం నుంచి గోధుమ రొట్టెలు, గోధుమరవ్వతో సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన ప్రసాదాన్ని భక్తులకు, స్థానికులకు అందించారు. దర్గా, దర్బార్ నిర్వాహకులు (ఇన్‌చార్జి) ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్, సుమారు వేయిమందికి అన్నసమారాదన చేశారు.

ఇదిలావుండగా జిల్లా వక్ఫ్‌బోర్ట్ మాజీ అధ్యక్షులు ఏ.కరీం ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ దేశంలో శాంతి, సౌభాగ్యం వర్ధిల్లాలని, సర్వమానవాళి కుల, మత, వర్గ బేధాలు మరిచి జీవించాలని కోరారు.

## అక్టోబర్ 23న శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం



విజయనగరం: ఉత్తరాంధ్ర కల్పవల్లి, ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవాలు వంశపార్యపర్య ధర్మకర్త అశోక్‌గజపతి రాజు ఆదేశానుసారం అక్టోబర్ 23వ తేదీన జరుగుతుందని దేవదాయ, ధర్మదాయ శాఖ డిప్యూటి కమీషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి, శ్రీపైడితల్లి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి పి.వి.ఎ.వి.ఎస్.భానూరాజా పంయుక్తంగా తెలిపారు. బుధవారం దేవస్థానం కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. జాతర సందర్భంగా అక్టోబర్ 22 తొలేళ్ళ ఉత్సవం, 30వ తేదీన తెప్పోత్సవం, నవంబర్ 6వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 28వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు మండల దీక్షలు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 28వ తేదీన చదురుగుడి వద్ద ఉదయం 8గంటలకు మండలదీక్షలు ప్రారంభమౌతాయని, 29వ తేదీన ఉదయం 8.30 గంటలకు చదరుగుడివద్ద, 10.గ్టల ఒక్క నిమిషానికి వనం గుడి వద్ద పందిరిరాట వేస్తామన్నారు. అక్టోబర్ 19వ తేదీన అర్ధమండల దీక్ష ప్రారంభమౌతుందని, నవంబర్ 4వ తేదీన వనంగుడి వద్ద కలశజ్యోతి, 7వ తేదీన వనంగుడి వద్ద చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణలుంటాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు, వేదపండితులు శంబర శంకర శర్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు. పై కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీలు పొందగలరని వారు తెలిపారు.

## అంగన్వాడీల్లో విద్యుత్ సౌకర్యానికి పంచాయతీ నిధులు

కొయ్యూరు : అంగన్వాడీ లకు విద్యుత్ సౌకర్యం కల్పిం చేందుకు పంచాయతీ సాధా రణ నిధుల నుంచి మంజూరు చేస్తామని ఎంపిడిఒ ఎస్‌కె.రహ మాన్ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం లేదన్నారు. వాటికి విద్యుత్ సౌకర్యం కల్పిం చేందుకు అవసర మయ్యే నిధులను ఆయా పంచాయతీల సాధారణ నిధుల నుంచి ఇస్తామని చెప్పారు. వర్షాలు కురుస్తున్నం దున పరిశుభ్రతపై దృష్టిసారిం చామన్నారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు ఇంటి పన్నులు వసూలుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

అనకాపల్లి : ప్రముఖ నటుడు కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకులు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిబిల్లి పరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఆసుపత్రి సూపరిడెంట్ జగన్మోహన్ పాల్గొని ముందుగా కేక్ కటింగ్ చేసారు. అనంతరం కార్యకర్తలు రక్తదానం చేసారు. ఈసందర్బంగా పరి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిరంజీవి జన్మదిన వేడుకల సందర్బంగా రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దాడి బాను, అనీల్, అచ్యుత్, తేజ, రమేష్, సురేష్, నాగు, మోహన్, రామచంద్రరావు, శ్రావంత్, దుర్గా రాజేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



File No. REV-ULCOSLM(NOC)/203/2018-SA3(ULC3)-VSKPCO

ఎస్.ఎల్.నెం.52/2017/ సీ.స.
తేది: 12/08/2018

జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ కొమర శ్రీనివాస్‌రావు తండ్రి సైదిల్‌గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
|---|---|---|
| మద్దిలపాలెం | 42/2A1 | 94.28 చ.మీ డోర్ నెం.54-10-35 |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

G.SRIJANA
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం

IN THE HON,BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.226/2017 in O.S.49/2017
Between:
State Bank of Hyderabad,
District Court Branch, Visakhapatnam,
Rep. by its Branch Manager, ...Petitioner/Plaintiff
And
1. Smt. Adapaka Nishita,
2. Sri. Adapaka Pydi Raju ...Respondents/Defendants

NOTICE

To, RESPONDENTS:
1. Smt. Adapaka Nishita,
W/o. G. Krishna Prasad, Hindu, aged 36 years,
R/at. Plot No. 204, Opp. VUDA Park, R.K. Duplex Apartment,
Beside Visakha Museum, Beach Road, Visakhapatnam.
2. Sri. Adapaka Pydi Raju, S/o. not known to the petitioner,
Hindu, aged 67 years, R/at. D.No. 16-8-25, Official Colony,
Maharanipeta, Visakhapatnam-02.

Take notice that the above named plaintiff has filed suit against defendants for recovery of a sum of Rs.4,63,286/- (Rupees Four Lakhs sixty three thousand two hundred and eightysix only) together with subsequent interest and costs. State Bank of Hyderabad merged in State Bank of India, amendment petition filed by the plaintiff. Number of times the Hon'ble Court ordered notices to the Respondents/Defendants through court and by registered post, in all the times notices were returned unserved. Therefore you are hereby summoned to appear in the above named court and in the above numbered case on **04-09-2018 at 10:30 A.M** before the Hon"ble Court, either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as other in your absece the matter will proceed with further.

B.TRINADHA RAO, E.SRINIVASA RAO
G.RAMI REDDY & B.S.LAKSHMI
Advocates
Visakhapatnam-20

## కేరళ వరద బాధితులకు దేవస్థానం సబ్ క్యాంటీన్ వారు
# రూ.25 వేలు విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై నిర్వహిస్తున్న సబ్ కేంటీన్ అధినేత ద్వారపురెడ్డి. రామకృష్ణ (డిఆర్ కె) మరియు క్యాంటీన్ సిబ్బంది ఇటీవల సర్వస్వం కోల్పోయిన కేరళ వరద బాధితులకు తమ వంతు సహాయముగా రూ.25 వేలు దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్రకు అందజేసి కేరళ వరద బాధితులకు అందజేయవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ఈవో జితేంద్ర సబ్ కేంటీన్ అధినేత ద్వారపురెడ్డి.రామకృష్ణను మరియు సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# కేరళ బాధితులకు చేయూత



రావులపాలెం: భారీ తుఫాను, వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న కేరళ రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని మండలంలో స్కూలు, కాలేజి విద్యార్థులు విరాళాలు సేకరించారు. వీధి వీధి, షాపు షాపు తిరుగుతూ విద్యార్థులు కేరళ రాష్ట్రాన్ని ఆదుకోడానికి ఆపన్న హస్తం అందించాలని కోరుతూ విరాళాలు సేకరించారు. స్థానిక సంహిత జూనియర్, డిగ్రి కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రోగు చేసిన విరాళాలు ముఖ్యమంత్రి సహాయనిధికి జమ చేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలల విద్యాకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావులు పాల్గొని విద్యార్థులకు చేయూత నందించి, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ విరాళాల సేకరణలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసరు దేవి కుమార్, సూర్యనారాయణ, అనుపోజు దినేష్‌బాబు, కళాశాలల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాలల ప్రిన్సిపాల్స్ రామనరేష్, నాగబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పవిత్ర శ్రావణ మాసంలో నిర్వహించే పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పవిత్రోత్సవాల్లో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, వాస్తు మండపారాధన, వాస్తు హోమం, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ వితరణ వంటి కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అత్యంత శాస్త్రోక్తముగా ఆలయ అర్చకులు, వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

యానాం: పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 390 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి పుదుచ్చేరి హోంశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. అర్హులైన అభ్యర్థుల నుండి అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జనరల్ కేటగిరి 199, ఎంబిసి 70, ఒబిసి 42, ఎస్సీ 62, ఇబిసి 7, బిసిఎం 7, బిటిఎస్టీ 3 పోస్టులను రిజర్వేషన్ల వారిగా కేటాయించారు. ప్రతిభ కనభరిచిన క్రీడాకారులకు, ఎక్స్ సర్వీసు మెన్‌లకు 33 శాతం మహిళలకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్ వర్తిస్తుంది. అభ్యర్థులు 2018 సెప్టెంబర్ 22 నాటికి 18 నుండి 22 సంవత్సరాల లోపువారై ఉండాలని ఇంటర్ పాసై ఉండాలి, ఎంబిసి, ఒబిసి, ఇబిసి, బిసిఎం, బిసి అభ్యర్థులకు 3 సంవత్సరాలు ఎస్సీఎస్టీ అభ్యర్థులకు, స్పోర్ట్సులో ప్రతిభ కనబరిచిన వారికి 5 సంవత్సరాలు వయోపరిమితి సడలింపు ఉంటుంది. అభ్యర్థులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్, టెస్టులు, 200 మార్కులకు వ్రాత పరీక్ష ఉంటుంది. యానాం అభ్యర్థులకు తెలుగులో వ్రాత పరీక్షలను నిర్వహించనున్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 22 తేదీలోగా అన్‌లైన్‌లో చేసుకోవచ్చనన్నారు. మిగిలిన వివరాలకు పోలీస్ వెబ్ సైట్‌లో చూడాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

## శివసదన్ కాటేజీ నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళము



అన్నవరం: తూ.గో.జిఇ ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సత్యగిరి కొండపై దాతల విరాళముతో నిర్మిస్తున్న 138 గదుల శివసదన్ సత్రం నిర్మాణానికి తూ.గో.జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన తిబిరిశెట్టి.వెంకటేశ్వరరావు రూ.10 లక్షలు విరాళమును దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టీలు కొత్త.కొండబాబు,సింగిల్ దేవి.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాదితులకు నిత్యావసర వస్తువులు పంపిణి



రావులపాలెం: ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద ఉధృతి పెరిగింది. మండల పరిధి ఊబలంక శివారు తోకలంక ప్రాంతం వరద ముంపులో చిక్కుకుపోయింది. బుధవారం ఆర్డీఓ వెంకటరమణ, తహశీల్దారు బి. వెంకటేశ్వరరాజులు తోకలంక ప్రాంతానికి పడవలో చేరుకొని అక్కడ వరదలో చిక్కుకున్న ఒక్కో కుటుంబానికి 20 కేజీల బియ్యాన్ని అందజేసారు. ఆర్డీఓ, తహశీల్దార్లు అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలని తెలిపారు. ఆర్డీఓ వెంట ఆర్ఐ కార్తిక్, డిఎ ఎస్ నాగేశ్వరరావు, ఏఎస్ఓ పురుషోత్తమ కుమార్, ఎమ్.ఎస్.ఓ. సుభాష్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



అమలాపురం : పద్మభూషణ్, మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి గారు 63వ జన్మదిన వేడుకలు అభిమానులు అమలాపురంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా చిరంజీవ యువత అధ్యక్షులు యేడిద శ్రీను ఆధ్వర్యంలో స్థానిక స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో అభిమానులు సేవాదృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం లూయి అంధుల పాఠశాలలో దుప్పట్లు, బ్రెడ్లు వితరణ చేసారు. పాఠశాలలో విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో వంటెద్దు వెంకన్నాయుడు, సూదా చిన్నా, యర్రా నాగబాబు, మహాదశ నాగేశ్వరరావు, ఆకుల సూర్యనారాయణమూర్తి, సూదా మధు, కర్రి లక్ష్మణ్, యాళ్ల బాబి, గొర్తి పవన్, వర్రే శేషు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులు పొందిన సంజీవ్
## పాదయాత్రలో అడుగడుగునా సంజీవ్‌కు జన నీరాజనం



రావులపాలెం : సంజీవ్ పుట్టినరోజు సందర్భముగా చేపట్టిన వాడపాలెం నుండి వాడపల్లి వరకు ధర్మపోరాట పాదయాత్ర విజయవంతమైంది. అశేష జనావాహిని నడుమ, కార్యకర్తలు, నాయకులసమక్షంలో ఆత్రేయపురం మండలంలో ప్రారంభమైన సంజీవ్ పాదయాత్ర మెర్లపాలెం, లొల్ల మీదుగా వాడపల్లి చేరుకుంది. వీధి వీధిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు స్వాగతం పలకగా ప్రతి ఒక్కరికి అభివాదం చేసుకుంటూ సాగిన పాదయాత్ర వాడపల్లి ఆలయానికి చేరుకుంది. ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు, చైర్మన్ కరుటూరి నరసింహారావులు ఆలయ అర్చకులు, వేద పండింతులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా పుట్టిన రోజున స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఇది నా పూర్వజన్మ సుక్రుతమని, స్వామి ఆశీస్సులు తనకు, తన అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎప్పటికి ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నేపద్యంలో అదే స్ఫూర్తితో తాను తలపెట్టిన ధర్మపోరాట పాదయాత్రకు విచ్చేసి తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం సంజీవ్‌ను గజమాలతో సత్కరించి భారీ కేక్‌ను కట్‌చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. సంజీవ్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, చిలువూరి రామకృష్ణంరాజు, వాకలపూడి వెంకట కృష్ణారావు, ముళ్ళపూడి భాస్కరరావు, మద్దూరి సుబ్బారావు, ముత్యాల బాబ్జి, బెజవాడ హిమబిందు సతీష్, కుదప కృష్ణమూర్తి, దొడ్డపనేని త్రినాధ్, చిలువూరి నాగరాజు, కనుమూరి సీతారామచంద్ర వర ప్రసాదవర్మ, ముక్కపల్లి రామం, ఉండవల్లిదొరబాబు, రేలంగి సత్యనారాయణ, కుసుమే సుబ్బారావు, కోన శ్రీనివాస్, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెగిన టైటిల్ లాక్ గేట్లు
## ముంపుకు గురైన వేలాది ఎకరాలు







యానాం/తాళ్లరేవు: కోరంగి ఆత్రేయ నదీపాయపై ఏర్పాటుచేసిన టైటిల్‌లాక్ గేట్లు తెగిపోవడంతో వేలాది ఎకరాలు ముంపుబారిన పడ్డాయి. బుధవారం తెల్లవారుజామున కురుసంపేట టైటిల్‌లాక్ గేట్లు 5 మీటర్ల క్రిందభాగంలో గేట్లు తెగిపోవడంతో పెద్ద ప్రవాహంగా నీరు కోరంగి ఆత్రేయ నదీపాయలోకి వెళ్లడంతో ఈ విషయం తెలుసుకున్న పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పుదుచ్చేరి చీఫ్ ఇంజనీర్ షణ్ముఖ సుందరం, ప్రజాపనుల శాఖ ఇన్‌ఛార్జి సెక్రటరీ త్రిని లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను సమీక్షించి ఆ తెగిన గేటు ప్రదేశంలో కొత్త గేట్లు దించి ప్రవాహానికి అడ్డుకట్ట వేయాలని దవళేశ్వరం ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ విషయం తెలుసుకున్న ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కాకినాడ ఆర్డీవో రఘుబాబు, తాళ్లరేవు తహశీల్దారు లోధా జోసఫ్, టైటిల్‌లాక్ చేరుకుని ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ఎట్టి పరిస్థితులలోను గేట్లను మూసివేయకపోతే తాళ్లరేవు, కాజులూరు మండలాంలోని వేలాది ఎకరాలు ముంపుబారిన పడే అవకాశం ఉందని అధికారులకు తెలిపారు. ఉదయం నుంచి ఇరిగేషన్ అధికారులు రెండు గేట్లు దించినప్పటికీ ప్రవాహానికి అడ్డుకట్టపడలేదు. ప్రవాహం యధ్దేచగా సాగుతుంది దీంతో కాజులూరు, తాళ్లరేవు మండలాలనుండి రైతులు టైటిల్‌లాక్ గేట్ల వద్దకు వచ్చి అధికారుల తీరును తప్పుపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2015-16 సంవత్సరంలో టైటిల్‌లాక్ గేట్లు మరమత్తు పనులకు ఇరిగేషన్ శాఖ నుండి ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరుచేసిందని పాత గేట్లు స్థానంలో కొత్తగేట్లను సిద్ధంచేయవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులు పనిచేయకుండా నిర్లక్ష్యంచేయడంవలన ఈ గేట్లు తెగిపోయాయని ఆరోపించారు. పాత గేట్లు, తుప్పుపట్టినవాటికి ఆయిల్ పెట్టకుండా ఉండటంవలన శిధిలావస్థకు చేరుకున్నాయని వాటిని వరదల సమయంలో ఉపయోగించడంవలన ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కొత్తగేట్లు సిద్ధంచేయ కుండా రూ. 50 లక్షలు నిధులు ఏమియ్యాయని దీనిపై సమగ్ర దర్యాప్తుచేసి సంబంధింత అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ముప్పుబారిన పడిన వేలాది ఎకరాలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టైటిల్‌లాక్ గేటువద్దకు ముమ్మడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ సందర్శించి అధికారులతో మాట్లాడారు. స్థానిక పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు గేట్లు గోదావరిలోకి దించేసమయంలో దగ్గరుండి పర్యవేక్షించారు.

### ముప్పుప్రాంతాల పరిశీలన

వృద్ధ గౌతమి గోదావరికి రోజురోజుకు వరద పెరుగతుండటంతో గోదావరి వెంబడిఉన్న పలు కాలనీలు, పంట పొలాలుముంపు ప్రదేశాలను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషన్ జి గౌరీసరోజ, ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసు, డిప్యూటీ తహశీల్దారు జె. చంద్రన్‌లు పర్యటించి ప్రజలకు పలుసూచనలుచేశారు. సావిత్రి నగర్, గిరియంపేట, దుమ్మేటివారి పేట, పరంపేట, ఆడపడుచుల కాలనీ, అయ్యన్న నగర్, సుభద్రనగర్, కురుసంపేట, ఓల్డ్‌రాజీవ్‌నగర్, బాలయోగి కాలనీ, ఫ్రాన్స్‌తిప్పలోని పలు కాలనీలను పరిశీలించి నిరాశ్రులైన బాధితులకు పునారావాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐలాండ్ 3, పరంపేట, బీమ్‌నగర్ సొసైటీ భూములలో నీటమునిగిన వరిపొలాలను పరిశీలించి అంచనాలను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేధించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ మత్స్యశాఖ, రెవెన్యూ, పలుశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా నేత జగన్‌పై తెదేపా తీరు దారుణం




గాజువాక: వైకాపా రాష్ట్ర అధ్యక్షులు,ప్రతిపక్షనేత వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్రలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకుంటుంటే తెదేపా అర్థంలేని మాటలతో విమర్శించడం దారుణమని రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్డపూడి పరదేశి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాయకరావుపేటలో ప్రజాసంకల్ప యాత్రలో పాల్గొన్న వైయస్ జగన్‌పై నియోజకవర్గ ఎమ్మెల్యే వంగలపూడి అనిత బురదజల్లే ప్రయత్నం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి అవేదలను జగన్ చెప్పుకుంటుంటే అనిత జగన్ పై లేనిపోని ఆరోపణలుచేయడాన్ని ఖంటిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడబడితే అక్కడ తెదేపా నాయకులు అవినీతికి పాల్పడుతూ రాష్ట్రంను దోచుకుంటున్నారని విమర్శించారు. అనిత అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని, ముఖ్యంగా దళితుల భూములు కబ్జాలకు పాల్పడడం, దళితులపై దౌర్జన్యానికి పాల్పడడం దారుణమని అన్నారు.

రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలలో తెదేపా దళితులను దారుణంగా హింసించే కార్యక్రమాలను నిర్వహిస్తుందని, రానున్న రోజులలో వారికి గుణపాఠం జరగక మానదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పల్లాపెంటారావు, గోవింద్, ఎమ్‌వెంకటేష్, సంతోష్, దేముడు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రష్మిలో మరో కోణం



ఒకప్పుడు 'గుంటూరు టాకీస్' సినిమాలో తన ఎక్స్ ఫోజింగ్, ముద్దు సీన్లతో సెన్సేషన్ క్రియేట్ చేసిన రష్మి.....అప్పటి వరకు తనలో ఎవరూ చూడని కోణం చూపించి మరింత పాపులర్ అయింది. అయితే ఆ సినిమా తర్వాత రష్మి పలు చిత్రాలు చేసినా ఏ చిత్రంలోనూ అందాల ఆరబోతకు ప్రాధాన్యం ఇవ్వలేదు. చాలా కాలం తర్వాత రష్మి గ్లామర్ పరంగా మరోసారి హాట్ టాపిక్ అయింది. ఆమె నటిస్తున్న తాజా మూవీ 'అంతకు మించి' ఆగస్టు 24న విడుదలకు సిద్ధమవుతోంది. %ూఅష్ట్రశీతీ =ుంష్ట్రఎఱ రాజూవవష్ట్ర ూహౌత్ష్ట్రుఖఎఱ వీఱఅష్ట్రఱ వీశీజఱవ ఎతీుఱశ్రీవతీ ఝఱబఅష్ట్ర% ఈ చిత్రానికి సంబంధించి పోస్టర్లు, ప్రమోషనల్ సాంగులో రష్మి హాట్ అండ్ సెక్సీ లుక్ గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు. ఇటీవల ఈ మూవీ ప్రమోషన్లో పాల్గొన్న ఆర్ఎక్స్ 100 దర్శకుడు అజయ్ భూపతి కూడా రష్మి థైస్(తొడలు) తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. కేవలం రష్మి ఇమేజ్, ఆమె హాట్ ఫోజులతోనే సినిమాకు ఇంత హైప్ వచ్చింది. ఈ పరిణామాలపై రష్మి స్పందించారు. ఇందులో శృతిమించిన గ్లామర్, ఎక్స్ ఫోజింగ్ ఉందని నేను భావించడం లేదు. ఇటీవల విడుదల చేసిన ప్రమోషనల్ సాంగులో కూడా సెన్సువల్ గ్లామర్ చూపించాం. కేవలం ప్రోమో చూసి సినిమాపై అభిప్రాయానికి రావొద్దు. స్టోరీలో మంచి కంటెంటు ఉంది, మంచి పెర్ఫార్మెన్స్ ఉంటుంది అని రష్మి తెలిపారు. తొడలపై కామెంట్లపై చాలా మంది ఈ పోస్టర్లు చూసి మీ పెర్ఫార్మెన్స్ గురించి కాకుండా మీ థైస్(తొడలు) గురించి, ఫిజిక్ గురించే మాట్లాడుకుంటున్నారు. దీనిపై ఒక నటిగా మీ అభిప్రాయం ఏమిటి? అనే ప్రశ్నకు రష్మి స్పందిస్తూ... థైస్ ఉన్నాయండి ఏం చేయమంటారు? పోస్టర్లో కనిపించింది కాబట్టి మాట్లాడుతున్నారు. ఇట్స్ ఓకే.... అంటూ రష్మి స్పందించారు. కొత్తవారి నుండే అవకాశాలు మీరు ఇప్పటి వరకు చేసిన సినిమాలు గమనిస్తే కొత్త దర్శకులతోనే ఎక్కువగా వెళుతున్నారు. హారర్ బేస్డ్ సినిమాలను ఎంచుకుంటున్నారు. దీనికి కారణం ఏమిటి? అనే ప్రశ్నకు రష్మి రియాక్ట్ అవుతూ... నన్ను అప్రోచ్ అయ్యేవారు ఎక్కువగా కొత్త దర్శకుడు, కొత్త ప్రొడ్యూసర్స్ వస్తున్నారు. కథ నచ్చితే చేస్తున్నాను. నాకు మరో ఛాయిస్ లేదు. హారర్ స్టోరీకి గ్లామర్ యాడ్ చేయడం అనేది సక్సెస్ ఫార్ములా. నిర్మాత డబ్బులు పెట్టినపుడు వారు అవి తిరిగిరావాలని కోరుకుంటారు... అని రష్మి అన్నారు. గుంటూరు టాకీస్ రేంజిలో... 'గుంటూరు టాకీస్' లాంటి సక్సెస్ 'అంతకు మించి' మూవీ కూడా అందుకుంటుంది అనే నమ్మకం అయితే ఉంది. చాలా కష్టపడి పని చేశాం. ఇన్ని మాటలు(తొడల గురించి) విన్నాం. తప్పకుండా రిజల్ట్ వస్తుందని భావిస్తున్నాను. సినిమా ఎక్కువ మందికి నచ్చాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాంటి కామెంట్స్ బాధిస్తాయి డ్రెస్సింగ్ విషయంలో మీపైగానీ, అనసూయపై కానీ ఇటీవల విమర్శలు వచ్చాయి. అనసూయ దానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి? అనే ప్రశ్నిపై రష్మి రియాక్ట్ అవుతూ... అనసూయ చాలా సెన్సిటివ్, ఏమైనా అంటే వెంటనే హర్ట్ అవుతుంది. మా డ్రెస్సింగ్ గురించి మీకు సమస్య ఉంటే అక్కడితో ఆపేస్తే ఒకే. కానీ ఫ్యామిలీ మీదకు వెళ్లిపోవడం, పిల్లలను, భర్తను, ఇంట్లో పెద్దవారిపై కామెంట్స్ చేయడం బాధిస్తుంది. ఎందుకు చేస్తారో అర్థం కాదు డ్రెస్సింగ్ పరంగా చెప్పాలంటే..... ఇపుడు ఇదో పెద్ద ఇష్యూ అయిపోయింది. ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. ఇపుడు నేను చీరకట్టుకుని ఎంత పెద్ద క్రైమ్ చేసినా వదిలేస్తారా? నేను షార్ట్స్ వేసుకుని ఏం చేయకుండా ఉంటే విమర్శిస్తారా? నాకు నిజంగా అర్థం కాదు. బూతులు తిట్టడం అవసరమా? జనాలు ఫంక్షన్ బట్టి డ్రెసింగ్ ఉండాలని కోరుకోవడం కరెక్టే. కానీ ఆమె ఎలాంటి పరిస్థితుల్లో అలా వెళ్లాల్సి వచ్చిందో కూడా అర్థం చేసుకోవాలి. నేను అడిగేది ఒకటే... అంత బూతులు తిట్టాల్సిన అవసరం ఉందా? అభిప్రాయాలు చెప్పడంలో తప్పు లేదు. కానీ తిడుతూ కామెంట్స్ చేయడం కరెక్ట్ కాదు. నువ్వొక ఆడదానివా? మన కల్చర్ నీకు తెలియదా? ఇలాంటి కామెంట్స్ చేయడం సరైంది కాదు... అని రష్మి అన్నారు.



# చిత్రభాను

## 100 కోట్లపై కన్నేసిన గీత గోవిందం..

సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ నటించిన గీత గోవిందం చిత్రం ఘన విజయం వైపు దూసుకెళుతున్నది. గత ఆరు రోజుల్లో ఏ మాత్రం తగ్గకుండా భారీ కలెక్షన్లను సాధిస్తున్నది. పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి చిత్రాల సక్సెస్ తర్వాత గీత గోవిందం రూపంలో విజయ్ దేవరకొండ హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకొన్నారు. గత ఆరు రోజుల కలెక్షన్లు ఇలా ఉన్నాయి... గీత గోవిందం చిత్రం ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన కొద్ది రోజులకే రూ.50 కోట్ల మార్కును దాటింది. ఈ చిత్రం ఆరో రోజున ప్రపంచవ్యాప్తంగా 60 కోట్ల వసూళ్లను సాధించడం గమనార్హం. ఇదే ఊపు కొనసాగితే ఈ చిత్రం 100 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. సాధారణంగా వారంతం తర్వాత సోమవారం సినిమాల కలెక్షన్లు తగ్గుతాయి. కానీ గీత గోవిందం విషయంలో భారీ కలెక్షన్లు వచ్చాయి. ఆగస్టు 20 తేదీన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.5.5 కోట్లు వసూలు చేయడం సినిమాకు పెరుగుతున్న ఆదరణను చెప్పింది. కేవలం ఆరు రోజుల్లోనే పంపిణిదారులందరూ భారీ లాభాల్లోకి ప్రవేశించడంతో ఈ చిత్రాన్ని బ్లాక్‌బస్టర్‌గా కన్ఫర్మ్ చేశారు. యూఎస్ బాక్సాఫీస్ వద్ద గీత గోవిందం సత్తా చాటుతున్నది. తొలి రోజున మంగళవారం నుంచి గురువారం వరకు 731,490 డాలర్లు, శుక్రవారం 240,941, శనివారం 354,433, ఆదివారం 212,610 డాలర్లు వసూలు చేసిన ఈ చిత్రం మొత్తంగా 10.75 కోట్లు సాధించింది. గీత గోవిందం తర్వాత విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. తమిళ, తెలుగు భాషల్లో రూపొందుతున్న నోటా, అలాగే డియర్ కామ్రేడ్ చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. సెప్టెంబర్‌లో టాక్సీవాలాను రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.




## మిస్ గ్రానీ రీమేక్‌లో?



కథాంశాల ఎంపికలో నవ్యతకు పెద్దపీట వేస్తున్నది సమంత. ప్రధాన స్రవంతి చిత్రాలకు భిన్నంగా వినూత్న ఇతివ ృత్తాల్ని ఎంపిక చేసుకుంటున్నది. పెళ్లయిన తర్వాత సినిమాల ఎంపికలో సమంత ఆచితూచి వ్యవహరిస్తున్నదని చెబుతున్నారు. తాజాగా ఈ చెన్నై సోయగం దక్షిణ కొరియన్ చిత్రం మిస్ గ్రానీ తెలుగు రీమేక్‌లో నటించబోతున్నట్లు సమాచారం. నందినిరెడ్డి దర్శకత్వం వహించే ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై సురేష్‌బాబు నిర్మించబోతున్నట్లు తెలుస్తున్నది. 2014లో దక్షిణ కొరియాలో విడుదలైన మిస్‌గ్రానీ చిత్రం చక్కటి విజయాన్ని సొంతం చేసుకుంది.

ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా అనేక భాషల్లో పునర్నిర్మించబడి ప్రేక్షకుల ఆదరణ చూరగొంది. 70ఏళ్ల వ ృద్ధురాలు అనూహ్య పరిస్థితుల్లో 20ఏళ్ల యువతిగా మారుతుంది. యవ్వనాన్ని పొందిన ఆ వ ృద్ధురాలు జీవితంలో మిగిలిపోయిన లక్ష్యాల్ని ఎలా సాధించింది? ఈ క్రమంలో ఎదురైన సంఘటనలేమిటి? అనే అంశాల చుట్టూ వినోదాత్మకంగా మిస్ గ్రానీకథ నడుస్తుంది.

ఈ కథ సమంతకు ఎంతగానో నచ్చిందని, ఆమె ప్రోత్సాహంతోనే తెలుగు రీమేక్‌కు సన్నాహాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక సమాచారం త్వరలో వెల్లడయ్యే అవకాశాలున్నాయి.

## బికినీకి నో చెబుతా!



వర్ధమాన నాయికగా బెంగాలీ పరిశ్రమలో గుర్తింపును తెచ్చుకున్న దర్శన బానిక్ ఆటగాళ్లు చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. పరుచూరి మురళి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా బెంగాలీ సోయగం దర్శన బానిక్ మాట్లాడుతూ నా స్వస్థలం కోల్‌కత్తా. తొలుత నేను మోడల్‌గా పనిచేశాను. ఆ తర్వాత ఆరు బెంగాలీ చిత్రాల్లో నటించాను. ఓ వెబ్ సిరీస్ కూడా చేశాను. అభినయప్రధాన పాత్రల ద్వారా అక్కడ మంచి గుర్తింపు దక్కింది. ఆటగాళ్లు చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో నా పాత్ర పేరు అంజలి. స్వతంత్ర్య భావాలు కలిగిన యువతిగా నా పాత్ర సాగుతుంది. అంజలి ప్రేమలో నిజాయితీ ఉంటుంది. కోరుకున్న వాడిని దక్కించుకోవడానికి అంజలి ఏం చేసిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. తెలుగులో అరుంధతి మగధీర బాహుబలి సినిమాల్ని చూశాను. తెలుగులో నాకు ఇష్టమైన కథానాయకుడు ప్రభాస్. బాహుబలితో ఆయనకు పెద్ద ఫ్యానైపోయాను. అల్లు అర్జున్ నటనను కూడా ఇష్టపడతాను. రాజమౌళి సినిమాలో నటించాలన్నది నా డ్రీమ్. టాలీవుడ్ నాకు ఎంతగానో నచ్చింది. ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. అందాల ప్రదర్శనకు నేను పెద్దగా ప్రాధాన్యతనివ్వను. బికినీ సన్నివేశాల్లో అస్సలు నటించను. అభినయ ప్రధాన పాత్రలు చేయాలన్నదే నా లక్ష్యం అని చెప్పింది.



## నా పిల్లలకు డ్యాన్స్ నచ్చదు

**ప్రభుదేవా.. మంచి నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు, నిర్మాత. భిన్న విభాగాల్లో రాణిస్తూ బహుముఖప్రజ్ఞాశీలిగా పేరుతెచ్చుకున్నారాయన. ప్రతి రంగంలో తనదైన ముద్రను చాటుకున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం లక్ష్మి. ఏ.ఎల్ విజయ్ దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా ప్రభుదేవా పాత్రికేయులతో పంచుకున్న ముచ్చట్లివి..**

**లక్ష్మితో ఏం చెప్పబోతున్నారు?**

-గురుశిష్యుల కథ ఇది. న ృత్యం నేపథ్యంలో ఎమోషన్స్‌కు ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చి దర్శకుడు విజయ్ ఈ సినిమాను తెరకెక్కించారు.

**నటుడిగా వైవిధ్యతకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నట్లున్నారు?**

-ఒకప్పటిలా మూసధోరణిలో సినిమాలు చేయడంలో అర్థం లేదు. ఎంచుకునే ప్రతి కథలో వైవిధ్యత కనిపించాలని నిర్ణయించుకున్నాను.తమిళంలో పోలీస్ కథతో ఓ సినిమా చేస్తున్నాను. కుంగ్‌ఫూ నేపథ్యంలో సాగే కథను అంగీకరించాను. మరో సినిమాలో సీరియల్ కిల్లర్‌గా కనిపించబోతున్నాను.

**దర్శకుడిగా సినిమాలు తగ్గించారు?**

-నేను ఏది ప్లాన్ చేయను. దర్శకత్వం, నటన..ఏది వస్తే అది చేసుకుంటూ వెళ్లిపోతుంటాను. జనవరిలో దబాంగ్-3కు దర్శకత్వం వహించబోతున్నాను.

**తెలుగు సినిమాలకు సంబంధించి డ్యాన్సుల్లో వచ్చే మార్పుల్ని గమనిస్తుంటారా?**

-ఎనర్జీ కావాలనిపిస్తే తెలుగు పాటలే చూస్తుంటాను. ఇప్పుడున్న మాస్టర్స్‌లో ప్రతి ఒక్కరూ డ్యాన్సుల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. తెలుగులో వస్తున్న సినిమాలన్నీ చూస్తుంటాను.రంగస్థలం, భరత్ అనే నేనుతో పాటు ప్రతి సినిమా చూశాను.

**న ృత్య ప్రధాన కథాంశాలతో సినిమాల్ని తెరకెక్కించాలని ఎప్పుడూ అనిపించలేదా?**

-డ్యాన్స్ ప్రధాన సినిమాలు చేయడం చాలా కష్టం. దర్శకుడిగా నేను అలాంటి సినిమాలు చేయను. ఒకవేళ నేను ఆ తరహా కథ చెప్పినా నాతో సినిమా చేయడానికి నిర్మాతలు ముందుకురావడం లేదు.

**మీ పిల్లలకు న ృత్యాల్లో ఏమైనా ప్రవేశం ఉందా?**

-వాళ్లకు డ్యాన్స్ నచ్చదు. ముఖ్యంగా నేను చేసే డ్యాన్స్ వారికి అస్సలు ఇష్టం ఉండదు. ఇతరుల న ృత్యాలకు ఓ పది మార్కులు వేస్తే నాకు మాత్రం జీరో మార్క్‌లు ఇస్తారు.

**డ్యాన్స్‌మాస్టర్‌గా ఒకప్పుడూ బిజీగా ఉన్న మీరు ప్రస్తుతం కొరియోగ్రఫీపై పెద్దగా ద ృష్టిసారించడం లేదెందుకని?**

-ఇప్పుడు కొరియోగ్రఫీ చేయమని నన్ను ఎవరూ అడగడం లేదు (నవ్వుతూ). థగ్స్ ఆఫ్ హిందుస్థాన్‌తో పాటు తమిళంలో ధనుష్ నటించిన ఓ చిత్రానికి న ృత్యాలను సమకుర్చాను.

**మీరు నటించే సినిమాల విషయంలో దర్శకులు, కొరియోగ్రాఫర్స్‌కు ఏమైనా సలహాలు ఇస్తుంటారా?**

-యువకుడిగా ఉన్నప్పటితో పోలిస్తే ఇప్పుడు చాలా మారిపోయాను. దర్శకత్వం, నటన, కొరియోగ్రఫీ..ఇలా నాకు ఏ పని అప్పగిస్తే దానిపైనే ద ృష్టిసారిస్తాను.

మిగతా విషయాల్లో జోక్యం చేసుకోను. కొరియోగ్రాఫర్స్ కంపోజ్ చేసిన డ్యాన్సులు ఈజీగా అనిపిస్తే కొంచెం కష్టమైన స్టెప్స్ కావాలని అడుగుతాను. అంతకుమించి ఏం సలహాలు ఇవ్వను.

# 203 పరుగుల తేడాతో కోహ్లీసేన విజయం

## • 2-1కి తగ్గిన ఇంగ్లాండ్ ఆధిక్యం • కోహ్లీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్






ట్రెంట్‌బ్రిడ్జ్: ఎదురు చూసిన ఫలితం రానేవచ్చింది. విరాట్ కోహ్లీ సారథ్యంలోని భారత జట్టు ఇంగ్లాండ్‌లో తొలి విజయం అందుకుంది. మూడో టెస్టులో ఆతిథ్య జట్టును 203 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించింది. లార్డ్స్ టెస్టుకు కసిగా ప్రతీకారం తీర్చుకుంది. విమర్శకుల కరకు మాటలకు ధీటుగా బదులిచ్చింది. తమపై నమ్మకం కోల్పోవద్దని అభిమానులను కోరిన విరాట్ కోహ్లీ తన మాట నిలబెట్టుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ ఆధిక్యాన్ని 2-1కి తగ్గించాడు. ఆటగాళ్లు, అభిమానుల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేశాడు. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలు తమ బాధ్యతలను 100 శాతం నిర్వర్తించాయి. విరాట్ కోహ్లీ (97, 103), అజింక్య రహానె (81; 29), ఛెతేశ్వర్ పుజారా (14; 72), శిఖర్ ధావన్ (35; 44), కేఎల్ రాహుల్ (23; 36), హార్దిక్ పాండ్య (52 నాటౌట్; 5/28), బుమ్రా (5/85), ఇషాంత్, షమి అద్భుతంగా రాణించారు. ఇక వికెట్ కీపర్‌గా అరంగేట్రం మ్యాచ్‌లోనే ఆరుగురి క్యాచ్‌లు అందుకొని రిషబ్ పంత్ రికార్డు సృష్టించాడు. స్లిప్‌లో కేఎల్ రాహుల్ మొత్తం 7 క్యాచ్‌లు అందుకొని ఇంగ్లాండ్ పతనంలో కీలక పాత్ర పోషించాడు. బౌలర్లు సరైన లైన్ అండ్ లెగ్త్‌లో బంతులు విసిరి ఇంగ్లాండ్‌ను ఉక్కిరి బిక్కిరి చేశారు. మూడున్నర సెషన్లలోపే పది వికెట్లు పడగొట్టి విజయాన్ని అందించారు. కోహ్లీ, రహానె, పుజారా విలువైన పరుగులు చేయడమే విజయానికి మూల కారణం. ఓవర్‌నైట్ స్కోరు 311/9తో ఐదో రోజు, బుధవారం బ్యాటింగ్ ఆరంభించిన ఇంగ్లాండ్ చివరి వికెట్ తీయడానికి ఎక్కువ సమయం పట్టలేదు. ఏడు పరుగుల తేడాతో, కేవలం 17 బంతుల్లోనే టీమిండియా బౌలర్లు వారి కథ ముగించారు. నాలుగో రోజు చివర్లో కాస్త ప్రతిఘటించిన ఆదిల్ రషీద్ (33; 64 బంతుల్లో 5x4, 1x6) నాటౌట్‌గా నిలిచాడు. నైట్ వాచ్‌మన్ జేమ్స్ అండర్సన్ (11; 24 బంతుల్లో 1x4)ను రవిచంద్రన్ అశ్విన్ ఔట్ చేశాడు. స్లిప్‌లో రహానె అతడి క్యాచ్ అందుకున్నాడు. దీంతో 521 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 317 పరుగులకు ఆలౌటైంది. సమీకరణం 2-1గా మారింది. విరాట్ కోహ్లీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అవార్డు అందుకున్నాడు. సౌథాంప్టన్‌లో ఈ నెల 30న ప్రారంభమయ్యే నాలుగో టెస్టులో భారత్ గెలిస్తే సిరీస్ అత్యంత రసవత్తరంగా మారుతుంది. ఘోర పరాజయం నుంచి పుంజుకున్న భారత్ ఆ కీలక పోరులో కచ్చితంగా బాగా ఆడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

**స్వల్ప స్కోర్లు:**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 329/10 (94.5 ఓవర్లకు)**
**ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 161/10 (38.2 ఓవర్లకు)**
**భారత్ రెండో ఇన్నింగ్స్ : 352/7 డిక్లేర్ (110 ఓవర్లకు)**
**ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: 317/10 (104.5 ఓవర్లకు)**

# చిరంజీవిని కలిసిన పవన్



హైదరాబాద్: పవన్‌కల్యాణ్ తన అన్నయ్య చిరంజీవిని కలిశారు. మెగాస్టార్ బుధవారం తన పుట్టినరోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పడానికి పవన్ కుటుంబ సమేతంగా చిరంజీవి నివాసానికి చేరుకున్నారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పవన్‌తోపాటు ఆయన సతీమణి అన్నా లెజినోవా, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అన్నదమ్ములు ఇద్దరూ కలిసి ఉన్న ఈ చిత్రాలకు అభిమానులు లైక్ చేసి తెగ కామెంట్లు పెడుతున్నారు. పవన్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఈ ఫొటోల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అటు సోషల్ మీడియా లోనూ చిరుకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అభిమానులతోపాటు సినీ ప్రముఖులు కూడా మెగాస్టార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. తనను కలవడానికి ఇంటి ముందుకు వచ్చిన అభిమానులను ఆప్యాయంగా చిరంజీవి పలకరించారు.

# షూటింగ్‌లో భారత్‌కు మరో స్వర్ణం




న్యూఢిల్లీ: ఆసియా క్రీడల్లో భారత షూటర్ల హవా కొనసాగుతోంది. నాలుగో రోజు 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రహీ జీవన్ సర్నోబత్ (27) భారత్‌కు మరో స్వర్ణం అందించింది. తుది పోరులో థాయ్‌లాండ్ షూటర్ నెఫాస్వాన్ యాంగ్‌పాయ్‌బూన్ నుంచి గట్టి పోటీ ఎదురైనా నిలకడా రాణించిన రహీ రికార్డు స్కోరుతో స్వర్ణ పతకం దక్కించుకుంది. దీంతో ఏషియాడ్‌లో భారత్ పతకాల సంఖ్య పదకొండుకు చేరింది. ఇదే విభాగంలో పోటీపడిన మరో భారత షూటర్ మను భాకర్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. 2014 ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించిన రహీ, ఈసారి మాత్రం ఎలాంటి తప్పిదాలకు చోటివ్వకుండా స్వర్ణం ఒడిసిపట్టింది. అర్హత రౌండ్‌లో షూటర్ మనూ భాకర్ 593 పాయింట్లతో రికార్డు స్కోరు సాధించి ఫైనల్‌కు చేరుకోగా, రహీ 580 పాయింట్లతో ఏడో స్థానంలో నిలవడం విశేషం. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన పోరులో స్వర్ణం సాధించేందుకు రహీ రెండు సార్లు షూటార్లతో పోటీ పడటం విశేషం. థాయ్ షూటర్ యాంగ్, కొరియా షూటర్ కిమ్ మిన్‌జుంగ్ రజత, కాంస్య పతకాలను సొంతం చేసుకున్నారు.

ఇక 2010, 2014 కామన్వెల్త్ క్రీడల్లో రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం గెలుపొందింది. అంతకు ముందు యువ షూటర్ మనూ భాకర్ ప్రెసిషన్‌లో 297 పాయింట్లు, ర్యాపిడ్‌లో 296 పాయింటు సాధించి ఒక్క పాయింట్‌తో ప్రపంచ రికార్డుకు దూరంలో నిలిచిపోయింది. మరోవైపు 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ విభాగంలో భాకర్, అభిషేక్ వర్మలు పేలవమైన ప్రదర్శనతో ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు.

ఆసియా క్రీడల్లో భారత షూటర్లు మెరుగైన ప్రదర్శన చేస్తున్న సంగతి తెలిసిందే. తొలిరోజు అపూర్వీ చండేలా-రవి కుమార్ జోడి కాంస్యంతో భారత్‌కు తొలి పతకాన్ని అందించగా.. రెజ్లర్ భజరంగ్ పసిడి పతాకాన్ని గెలుపొందాడు. మరో షూటర్ దీపక్ కుమార్ రెండో రోజు రజత పతకం గెలుపొందాడు. మూడో రోజు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 16 ఏళ్ల సౌరభ్ చౌధురీ స్వర్ణం గెలవగా.. మరో షూటర్ అభిషేక్ వర్మ కాంస్యం సాధించాడు. 240.7 పాయింట్లతో సౌరభ్ ఏషియాడ్‌లో సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు.

### టెన్నిస్‌లో పతకం ఖాయం

జకర్తా: ఇండోనేషియా వేదికగా జరుగుతోన్న 18వ ఆసియా క్రీడల్లో టెన్నిస్‌లో భారత్ పతకం ఖాయం చేసుకుంది. మహిళల సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారిణి అంకిత రైనా సెమీస్ చేరింది. దీంతో ఆమెకు కనీసం కాంస్యం ఖరారైంది. పోటీల్లో భాగంగా బుధవారం అంకిత క్వార్టర్ ఫైనల్‌లో హాంకాంగ్ క్రీడాకారిణి వాంగ్ చాంగ్‌తో తలపడింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# జ్ఞానభేరిని విజయవంతం చేయాలి

**విజ్ఞానం పెంపొందించేందుకే జ్ఞానభేరి**
**విద్యార్థుల్లో మేథాశక్తిని పెంచేందుకు**
**ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**
**అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష**
**మంత్రి గంటా శ్రీనివాసరావు**



ఆంధ్ర విశ్వ కళా పరిషత్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జ్ఞానభేరి కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జ్ఞానభేరి సభకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని ఆంధ్రా యూనివర్శిటీనందుగల ఇ.సి. హాల్ నందు బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి గంటా శ్రీనివాసరావు జ్ఞానభేరి సభకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని అధికారులకు సూచించారు. విద్యార్థులకు విజ్ఞానం పెంపొందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు విద్యా ఫలాలను చేరువ చేసి వారిలో మేథాశక్తిని పెంపొందించడమే జ్ఞానభేరి ముఖ్యోద్దేశమని అన్నారు. సభకు హాజరు అయ్యే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏ ఒక్క విషయంలో కూడా ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని అధికారులతో అన్నారు.

విద్యార్థులు సభాప్రాంగణానికి ఉదయం సభ మొదలయ్యే సమయానికల్లా చేరుకోవాలని సూచించారు. సభా ప్రాంగణంలో నిర్వహించే పలు కార్యక్రమాలు, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సభా నివేదిక వద్ద జరుగుతున్న పనులను మంత్రి గంటా శ్రీనివాసరావు స్వయంగా వెళ్లి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఎస్. విజయరాజు, వైస్‌చైర్మన్‌లు పి. నర్సింగరావు, టి. కోటేశ్వరరావు, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె. నిరంజన్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జెసి సిరి, ఇంటర్ చార్జ్ సెక్రటరీ ఉదయ లక్ష్మి, సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ జిఎస్ఎన్ రాజు, దామోదర సంజీవయ్య న్యాయ విద్యాలయం వీసీ కేశవరావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సురేంద్ర జన్మదినానికి విస్తృత ఏర్పాట్లు



అనకాపల్లి: ప్రముఖ సంఘ సేవకులు తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆయన అభిమానులు తెలిపారు. స్థానిక మెయిన్ రోడ్‌లో సురేంద్ర నివాసం వద్ద ఏర్పాటు చేసిన, విలేకర్ల సమావేశంలో మళ్ల రాంబుజ్జి మిత్ర మండలి, సురేంద్ర మిత్రమండలి, లాఫింగ్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 25న రావుగోపాలరావు కళాక్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురేంద్ర జన్మదినం సందర్భంగా బ్రోచర్‌ను ఆవిష్క రించారు. అదేరోజు ఉదయం 9 గంటలకు స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో రాంబుజ్జి మిత్రమండలి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు, 10 గంటలకు సురేంద్ర మిత్రమండలి ఆధ్వర్యంలో పట్టణంలో పలు చోట్ల మొక్కలునాటే కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు ఉదయం 11 గంటలకు లక్ష్మీదేవిపేటలో కొణతాల బాలు, కాళ్ల రాంప్రసాద్, ఆధ్వర్యంలో స్థానిక జీవిఎంసీ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు బూట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఉదయం 11.30 నిమిషాలకు గుండాలవీధి జంక్షన్ వద్ద బీసీ వసతి గృహం విద్యార్థులకు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ మద్యాహ్నం 12 గంటలకు బిఆర్టీ కోలనీ యూత్ ఆద్వర్యంలో న్యూకోలనీగల మానసిక దివ్యాంగులకు భోజనం ఏర్పాటు మద్యాహ్నం ఒంటి గంటకు వెంకుపాలెం వృద్ధాశ్రమంలో కూండ్రం యూత్ ఆద్వర్యంలో భోజనం ఏర్పాట్లు, సాయంత్రం స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో జన్మదిన వేడుకలు ప్రారంభిస్తున్నారని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లపు నూకరాజు, యల్లపు దేవరాయులు, ఆడారి కుమార్‌స్వామి, సోదరి సంక్షేమ సంఘం వినాయక సామూహిక నిమజ్జన కమిటీ, పట్టణ అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ సంఘం, హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను కలిసిన లాలం



అచ్యుతాపురం: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా సంకల్పయాత్ర చేస్తున్న వైయస్‌ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని వైయస్‌ఆర్‌సీపీ విశాఖజిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు పాయకరావుపేట నియోజక వర్గం దార్లపూడిలో కలిశారు. ఈ సందర్భంగా జగన్ జిల్లాలో పార్టీ పరిస్థితులను లాలం రాంబాబును అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో జగన్‌తో కలిసి లాలం పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఉత్సవాలతేదీలు ఖరారు

విజయనగరం: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దేవత, విజయనగరం వాసుల కొంగుబంగారం పైడితల్లమ్మవారి జాతర మహోత్సవాల తేదీలను దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ యన్.వి.ఎస్.ఎస్.ఎన్. మూర్తి, ఈవో బహానురాజా ప్రకటించారు.

అక్టోబర్ 22న తోలేళ్ళ ఉత్సవం, 23న సిరిమానోత్సవం జరగనుందని తెలిపారు.

30న అమ్మవారి తెప్పోసత్సవం, నవంబర్ 11న అమ్మవారికి ఉయ్యాలకంబాల కార్యక్రమంతో ఉత్సవాలకు ముగింపు పలకనున్నారు. సెప్టెంబర్ 28న మండల దీక్షలు ప్రారంభంతో ఉత్సవానికి అంకురార్పణ జరగనుంది.




• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com